


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 27-09-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 15 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# కేంద్ర మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు



- టెలికాం రంగంలో సంస్కరణలకు శ్రీకారం
- చెరకు రైతుల కోసం ప్రత్యేక ప్యాకేజీకి ఆమోదం
- అమల్లోకి రానున్న ఎన్‌డీసీపీ 2018
- 2020 నాటికి దేశంలో 40లక్షల ఉద్యోగాలు అంచనా

దిల్లీ: టెలికాం రంగంలో సంస్కరణలకు శ్రీకారం చుడుతూ కేంద్ర ప్రభుత్వం మరో ముందడుగేసింది. కొత్త టెలికాం విధానానికి కేంద్ర కేబినెట్ బుధవారం (సెప్టెంబర్ 26) ఆమోద ముద్ర వేసింది. దీంతో పాటు కేంద్ర మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

చెరకు రైతుల కోసం గత జూన్‌మాసంలో రూ.8500 కోట్ల ప్యాకేజీని ప్రకటించిన కేంద్రం తాజాగా.. మరో రూ.4500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీకి ఆమోదం తెలిపింది. చక్కెర ఎగుమతి కోసం మిల్లులకు రవాణా రాయితీ కింద ఈ ప్యాకేజీని పంపిణీ చేయాలని నిర్ణయించింది. మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలను ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదించింది.

కేంద్ర కేబినెట్ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయం జాతీయ టెలి కమ్యూనికేషన్ పాలసీ 2018కు ఆమోదం తెలపడం, దీంతో అతి త్వరలో నేషనల్ డిజిటల్ కమ్యూనికేషన్స్ పాలసీ (ఎన్‌డీసీపీ) 2018 అమల్లోకి రానుంది. దీని ద్వారా కొత్తగా 40 లక్షల తరువాయి 2లో..

## అమెరికాలో పరిశ్రమ ప్రముఖులతో
# చంద్రబాబు సమావేశం



అమెరికా: ఏపీ సీఎం చంద్రబాబు నాలుగో రోజు పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. 'కృత్రిమ మేధస్సు-నమూనా పరిణామ క్రమం' అనే అంశంపై పరిశ్రమ ప్రముఖులతో చంద్రబాబు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. అత్యాధునిక ఐవోటీ సాధనాలు-కృత్రిమ మేధస్సు ఆవశ్యకతపై ఈ సమావేశం లోచంద్రబాబు తన అభిప్రాయాలను వెల్లడించారు.

ప్రాథమిక విద్య నుంచే కృత్రిమ తరువాయి 2లో..

# ఆధార్‌పై కోర్టు తీర్పు చరిత్రాత్మకమైనది

**అరుణ్ జైట్లీ, రవిశంకర్ ప్రసాద్ హర్షం**

**బ్యాంకు ఖాతాలకు ఆధార్ తప్పనిసరికాదు**

**సుప్రీంకోర్టు**



దిల్లీ: ఆధార్ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకమైనదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ అన్నారు. ఆధార్ విధానాన్ని న్యాయ పరిశీలన అనంతరం కోర్టు అంగీకరించిందని, సుప్రీంకోర్టు నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామని జైట్లీ తెలిపారు.

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం బుధవారం ఆధార్ రాజ్యాంగబద్ధమైన దేనని తీర్పు చెప్పింది. అయితే ఆధార్ చట్టంలోని కొన్ని నిబంధనలను రద్దు చేసింది. మొబైల్ ఫోన్లు, బ్యాంకు ఖాతాలు, పాఠశాలలో ప్రవేశాలకు ఆధార్ అవసరం లేదని తెలిపింది. కాగా కోర్టు తీర్పుపై కేంద్ర మంత్రులు అరుణ్ జైట్లీ, రవిశంకర్ ప్రసాద్ హర్షం వ్యక్తంచేశారు. ఆధార్‌ను విమర్శించిన వారంతా సాంకేతికతను తిరస్కరించకూడదని జైట్లీ సూచించారు. మార్పులను అంగీకరించాలని కోరారు. కాంగ్రెస్ ఆధార్‌ను ప్రారంభించింది.. కానీ దాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలో కాంగ్రెస్‌కు తెలియలేదు అని ఆయన పేర్కొన్నారు. నేడు కోర్టు ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యానికి లభించిన ప్రోత్సాహమని అన్నారు. సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు చేకూర్చడానికి తరువాయి 2లో..

# చంద్రబాబు-లోకేష్ అవినీతిపై ఆధారాల్లేవు

## - హైకోర్టులో పిల్ ఉపసంహరణ
## - రాజకీయంగా వేసిన పిటిషన్‌లా ఉంది : హైకోర్టు ఆగ్రహం



అమరావతి/హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పైన దాఖలైన వ్యాజ్యాన్ని పిటిషనర్ బుధవారం వెనక్కి తీసుకున్నారు. ఐటీ కంపెనీల పేరుతో అక్రమాలు జరిగాయని మాజీ న్యాయమూర్తి శ్రవణ్ కుమార్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణార్హతను పరిశీలించిన న్యాయస్థానం, అవినీతి ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని తేల్చి చెప్పింది. పూర్తి ఆధారాలతో రావాలని పిటిషనర్‌కు కోర్టు సూచించింది. ఆధారాలు లేకుండా పిటిషన్లు వేస్తే విచారణకు స్వీకరించలేమని తేల్చి తరువాయి 2లో..

# ఇది పీఎం ఎస్-కిల్ ఇండియా



- నైపుణ్యం లేని కంపెనీకి కాంట్రాక్టును అప్పగించారు
- రాఫెల్‌పై విమర్శల జోరును పెంచుతున్న రాహుల్

దిల్లీ: కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ రాఫెల్ విషయంపై రోజు రోజుకీ తన విమర్శల జోరును పెంచుతున్నారు. బుధవారం రాఫెల్ విషయంపై ఆయన ట్విటర్ ద్వారా మరో సారి స్పందిస్తూ ప్రధాని మోదీ స్కిల్ ఇండియా క్యాంపెయిన్‌ను ఎస్-కిల్ ఇండియా అంటూ ఘాటుగా విమర్శించారు. విమానాల తయారీలో ఎటువంటి నైపుణ్యం లేనటువంటి కంపెనీకి రూ.30వేల కోట్ల తరువాయి 2లో..

# గిరిజన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం




**ఐటిడిఎ ప్రాంతాలలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పన**

**రాష్ట్రవ్యాప్తంగా 422 కొత్త డిఆర్ డిపోల ఏర్పాటు**

**ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేసే వైద్యులకు అధిక వేతనాలు**

**రాష్ట్ర సాంఘీక, గిరిజన సంక్షేమశాఖా మంత్రి నక్కా ఆనందబాబు**

విశాఖపట్నం: గిరిజన వర్గ ప్రజల సంక్షేమానికై రాష్ట్ర ప్రభుత్వం పలు అభివృద్ధి పథకాలను అమలు చేస్తుందని వాటిని ఖచ్చితంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని రాష్ట్ర సాంఘీక మరియు గిరిజన సంక్షేమశాఖా మంత్రి నక్కా ఆనందబాబు స్పష్టం చేశారు. బుధవారం స్థానిక హోటల్‌లో రాష్ట్రంలోని 6 ఐటిడిఎ ప్రాజెక్టు అధికారులు, గిరిజన సంక్షేమం, తరువాయి 2లో..

# 'జగని'జానికి....
# అడుగడుగునా నీరాజనం

- పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు
- సీపీఎస్ రద్దు చేస్తానని హామీ
- సెల్ఫీలు దిగేందుకు పోటీ... చిరునవ్వుతో సహకరించిన జననేత
- జగన్‌ను కలుసుకున్న సినీ దర్శకుడు ఎస్వీ కృష్ణా రెడ్డి, నిర్మాత అచ్చిరెడ్డి



విజయనగరం : ప్రజల సమస్యలు తెలుసుకోవటానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్షనేత వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర విజయనగరం జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది. జననేత 271వ రోజు పాదయాత్రను బుధవారం ఉదయం ఎస్.కోట నియోజకవర్గంలోని లక్కవరపు కోట మండలం రంగరాయపురం నుంచి ప్రారంభించారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా ఎస్.కోట అధికార పార్టీ ఎమ్మెల్యే లలిత కుమారి సొంతఊరు లక్కవరపుకోటలో జననేతకు జన నీరాజనం పలికారు. అడుగడుగున్న హారతులతో మహిళలు స్వాగతం పలికారు. అభిమాన నాయకున్ని కలవటానికి, సమస్యలు విన్నవించుకోవటానికి జనం తండోప తండాలుగా తరలివచ్చారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా వైఎస్ జగన్‌ను ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు కలిశారు. సీపీఎస్ విధానం రద్దు చేయాలని జననేతకు వినతిపత్రం సమర్పించారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే సీపీఎస్ రద్దు చేస్తానని హామీ ఇవ్వడంతో.. ఉద్యోగులు జననేతకు కృతజ్ఞతలు తెలపారు. అంతే కాకుండా తరువాయి 7లో..

# కీలక ఆధారాలు సేకరించాం : ఏపీ డీజీపీ



విశాఖపట్నం : మన్యంలో ఆంధ్రప్రదేశ్ డీజీపీ ఆర్పీ ఠాకూర్ పర్యటించారు. డుంబ్రిగూడ మండలం లివిటిపుట్టులో ఎమ్మెల్యే సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సోమ హత్య జరిగిన ప్రాంతాన్ని డీజీపీ పరిశీలించారు. మావోయిస్టుల దాడి, అనంతర పరిణామాలపై స్థానిక పోలీసు అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... మావోయిస్టుల దాడిలో ప్రజాప్రతినిధులు మృతి చెందడం బాధాకరమన్నారు. ఘటనకు సంబంధించి చాలా కీలక ఆధారాలు సేకరించామని, కేసు దర్యాప్తు కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మన్యంలో మావోయిస్టులు లేరని తాము ఎప్పుడూ చెప్పలేదని, ఈ ప్రాంతంలో వారి కార్యకలాపాలు బాగా తగ్గాయని మాత్రమే చెప్పామన్నారు. పోలీసుల వైపు నుంచి ఏమైనా లోపాలు ఉంటే సరిదిద్దుతామని వెల్లడించారు. రాంగూడ్ ఎన్‌కౌంటర్ తర్వాత పోలీసులపై దాడి చేసేందుకు అనేక సార్లు మావోయిస్టులు ప్రయత్నించారు...పోలీసులు కూడా అప్రమత్తంగా ఉండి తిప్పికొట్టారని డీజీపీ వివరించారు. లివిటిపుట్టుకు కొద్దిదూరంలోనే తరువాయి 2లో..



# జెడ్‌ఆర్‌యూసిసి సభ్యునిగా గొంతిన సాయిరామ్



అనకాపల్లి : పట్టణానికి చెందిన భారతీయ జనతాపార్టీ నాయకులు గొంతిన భక్త సాయిరామ్‌కు ప్రతిష్టాత్మకమైన జెడ్‌ఆర్‌యూసిసి సభ్యత్వం లభించింది. ఈ మేరకు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు ఆదేశాలు విడుదల చేసారు. బారతీయ జనతాపార్టీ నాయకులుగా ఈ ప్రాంతంలో చాలా కాలంగా పనిచేస్తున్న సాయిరాం దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అడుగు జాడల్లో నడుస్తూ కన్నా లక్ష్మీనారాయణ, తోట విజయలక్ష్మి నాయకత్వంలో బిజెపిని గ్రామస్థాయిలోబలోపేతానికికృషి చేస్తున్న భక్తసాయిరామ్ . సేవలను గుర్తించి పార్టీ సిఫార్స్ మేరకు ఈ పదవికి ఎంపిక చేసారు.భక్త సాయిరామ్ 1996వ సంవత్సరంలో బిజెపి పార్టీలోచేరి గత 22 సంవత్సరాలుగా పార్టీ కోసం కృషి చేసారు. బిజెపి జిల్లా స్థాయిలో యువ మోర్చలో ఎక్కువ సంవత్సరాలు పనిచేసి జిల్లా ప్రధనా కార్యదర్శిగా మూడు పర్యాయాలు పనిచేసారు. విస్తృతంగా పార్టీ కోసం పనిచేస్తున్న వ్యక్తికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నియామకం చక్కని ఉదాహరణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివి రామరాజు, ఎన్ఎన్ అప్పారావు, తరుచా నారాయణమూర్తి , శంకర్రావు, మొల్లి రామకృష్ణ పట్టణ ప్రధాన కార్యదర్శి కర్రి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నడమి వలసలో స్వచ్ఛతయే సేవా కార్యక్రమం



అనంతగిరి : మండలంలోని నడిమి వలస మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు నరాజి మల్లేశ్వరావు అద్వర్యం లో ప్రభుత్వ అదేశాలమేరకు స్వచ్ఛత యె సేవా కార్యక్రమంలో భాగంగా నడిమివలస గ్రామంలో విద్యార్థులు,గ్రామస్థుల భాగస్వామ్యంతో పరిస రాల పరిశుభ్రత మంచినీళ్ల టెంకులు చెరు వుల నాచులు తీయటం విధులను శుభ్రపరచే కార్య క్రమాలు చేపట్టేరు. ఈ కార్యక్రమంలో గ్రామ స్థులు,విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భీమిలీ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల పాదయాత్ర

భీమునిపట్నం : వైసిపి అదినేత వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర మూడు వేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బుదవారం భీమిలి మండలం కాపులుప్పాడ పంచాయతీ పాత పరదేశిపాలెం నుంచి నగరపాలెం పంచాయతీ, చేపలుప్పాడ పంచాయతీలు మీదుగా భీమిలి సమన్వయ కర్త అక్కరమాని విజయనిర్మల ఆద్వర్యంలో సంఘీ బావ యాత్ర నిర్వహించారు. ఈ కార్య క్రమం లో భీమిలి పట్టణ అద్యక్షులు అక్కర మాని. వెంకటరావు. జీరు.వెంకటరెడ్డి, మండల అద్య క్షులు బోని బంగారు నాయుడు,పాల.జిల్లా కార్య దర్శి కోడిబోయిన రమణ, నాయుకులు ఎరుసు అప్పలకొండ రెడ్డి, పాల.రమణ, పాల అప్పన్న, సాడి.రమణ,యువ నాయుకులు కోడి బోయిన వరహాలు, మేరుగు చిన్నారావు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమీషనర్



భీమునిపట్నం : స్థానిక పోలీస్‌స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ మహేష్ లడ్డా సందర్శించారు. తగరపు వలస భీమిలిలో వున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అలాగే తగరపువలస భీమిలి మెయిన్ రోడ్ లలో ట్రాఫిక్ సమ స్యలు ఎదు రవుతున్నాయని వాటిని వెంటనే పరష్కరించాలని సి.ఐ బాల సూర్యా రావు ను అదేశించారు.

అలాగే స్టేషన్ కు సంబంధించిన ఆస్తు లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్య క్రమం లో ఏ.సి.పి నాగేశ్వరరావు, ట్రాఫిక్ ఏ.సి.పి కృష్ణ వర్మ. ట్రాఫిక్ సి.ఐ. హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల విస్తరణ పనులను వేగవంతం చేయండి

## మున్సిపల్ అధికారులకు సూచించిన అశోక్ గజపతి

విజయనగరం : పట్టణంలో జరుగుతున్న రోడ్ల విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కేంద్ర మాజీ మంత్రి, పార్లమెంట్ మాజీ సభ్యులు అశోక్ గజపతిరాజు మున్సిపల్ అధికారులకు సూచించారు. మున్సిపల్ కార్యా లయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి పండుగ దగ్గర పడుతున్న నేపధ్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా రోడ్ల విస్తరణ పనులను వేగవంతం చేయవల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందన్నారు. పనులు చేయడంలో జాప్యం చేస్తున్న కాంట్రా క్టర్లను బ్లాక్‌లిస్టులో పెట్టాలని సూచించారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో నాటిన మొక్కల పెంచే బాధ్యతను కూడా అధికారులేే తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయ డంలో అధికారుల అలసత్వం కనిపిస్తోందన్నారు. దీనిని సరిచేసు కోవాలని సూచించారు. అలాగే పైడితల్లి అమ్మవారి పండుగ సందర్భంగా భక్తులకు అసౌకర్యం కలుగకుండా రోడ్ల మరమ్మతు పనులను చేపట్టాలని, వీదిదీపాలు సక్రమంగా వెలిగేవిధంగా చూడాలని, అలాగే పట్టణాల్లో ప్రధాన కూడళ్లను విద్యుత్ దీపాలతో సుందరీ కరించాలని సూచించారు. ఈ సమావేశంలో విజయనగరం శాసన సభ్యురాలు మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, మున్సిపల్ కమీషనర్ టి.వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

# నేటి నుంచి జిల్లాస్థాయి నెట్ బాల్ పోటీలు

భీమునిపట్నం : జిల్లా నెట్ బాల్ సెలక్షన్స్ అండ్ టోర్నమెంట్, స్థానిక సెయింటాన్స్ ఎయిడెడ్ బాలికల ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో నేటి నుంచి ఎస్.జి.ఎఫ్.ఆద్వర్యం లో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్.లలిత్ కుమార్, సెయింటాన్స్ ఎయిడెడ్ బాలికల ఉన్నత పాఠశాల పి.ఇ.టి నల్లా శ్రీను తెలిపారు. 14,17 ఏళ్ళలోపు విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లా లోని వివిధ ఉన్నత పాఠశాలల్లో నెట్ బాల్ ఆడుతున్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటు న్నారని ఇందులో ప్రావీణ్యం పొందిన బాల బాలికలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# భూసార పరీక్ష ఆధారంగానే ఎరువులు వినియోగించాలి



గొలుగొండ : మండల వ్యవసాయాధికారి మధుసూదనరావు భూసార పరీక్షల ఆధారంగానే పొలాల్లో ఎరువులను ఎలా వాడాలో అవగాహన కల్పించారు. బుధవారం మండలంలో అమ్మపేట గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎరువుల వినియోగం అంతా వ్యవసాయ అధికారుల సూచన మేరకే జరగాలన్నారు. రసాయన ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువులను ఎక్కువగా వినియోగిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణఅధికారి సురేష్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# మినీ గోకుళంకు భూమి పూజ



గొలుగొండ : బుధవారం మినీ గోకులం భవన నిర్మాణానికి మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలకేంద్రంలో పాడి పశువుల రక్షణకు రైతులు ఉపయోగించుకునే విధంగా ప్రభుత్వం గోకులం నిర్మాణం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ ఏడి మోహన్‌రావు మాట్లాడుతూ మండల కేంద్రంలో గోకులం నిర్మాణానికి ప్రభుత్వం రూ. 21లక్షల రూపాయల నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ అవకాశాన్ని పాడిరైతులు సద్వినియోగ పర్చుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ పశువైద్యాధికారిణి బోళెం అశ్విని, కేడిపేట పశువైద్యాధికారి ప్రతాప్, పంచాయతీ కార్యదర్శి రఘురాం, గొలుగొండ మాజీ సర్పంచ్ పారేపల్లి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# చెత్తపై జరిమానా చర్యలు ఉపసంహరించాలి

### పారిశుధ్యం ప్రయివేటీకరణకే ఈ చర్యలు

విశాఖపట్నం : నగర పరిశుభ్రం పేరుమీద చెత్తను తడి పొడిగా వేరుచేయకపోయినా, భయటవేసినా భారీ జరిమానాలు విధిస్తున్నట్లు జివిఎంసి నిర్ణయం చేయటాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ఇది ఏకపక్ష నియంతృత్వచర్యగా సిపిఎం భావిస్తు న్నది. ఈ జరిమానా నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నది.

సాలీడ్‌వెస్ట్ మెనేజ్‌మెంట్ 2016 నిబంధనల ప్రకారం చెత్తను రోడ్డుమీద వేస్తే మొదటిసారిగా రూ. 300, రెండోవసారి రూ.500, మూడవసారి రూ.1000 జరిమానా విధిస్తున్నట్లు జివిఎంసి ప్రకటించింది. అలాగే బయట మలమూత్రాలు పోసేవారికి జరిమానాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇవన్నీ పారిశుధ్య నిర్వహణను ప్రైయివేటీకరణ చేయటంలో భాగమే. పారిశుధ్యానికి అయ్యే పూర్తి ఖర్చును ప్రజల దగ్గర నుండి నెలవారి యూజర్ చార్జీల పేరుమీద వసూళు చేయటానికి ఈ చర్యలు ప్రారంభంగా చేపట్టారు. గతంలో చెత్తను తడి, పొడిగా వేరుచేయకపోతే ఇళ్ళ దగ్గర నుండి చెత్తను సేకరించమని కూడా జివిఎంసి తీర్మానం చేసింది. తడి, పొడిగా చెత్తను వేరుచేసేలా ప్రజల్ని చైతన్యవంతం చేసి అమలు చేయాల్సిన చర్యలను బలవంతంగా జరిమానాల రూపంలో చర్యలు చేపట్టటం అప్రజాస్వామిక చర్య. సులాభ్ కాంప్లెక్స్‌ల్లో మలమూత్రానికి రూ.5/-లు యూజర్ ఛార్జీ విధించటం వల్ల దానిని చెల్లించలేక బహిర్గతంగా మలమూత్రాలు చేస్తున్నారు. ఈ వాస్తవాన్ని జివిఎంసి గుర్తించాలి.

### అక్టోబర్ 31లోగా

# ఓటరుగా నమోదు కావాలి

రోలుగుంట : జనవరి 1, 2019 నాటికి 18 ఏళ్లు వయస్సు ఉన్నవారు నిండుతున్న వారు ప్రతీ ఒక్కరూ విధిగా నూతన ఓటరుగా చేరాలని తహశీల్దార్ అప్పలనాయుడు కోరారు. బుధ వారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆన్‌లైన్ గ్రామాల్లో బిఎల్‌ఒ వద్ద అన్ని రకాల దరఖాస్తులు అందు బాటులోఉన్నాయని సంబంధిత ఫారం నింపి ఫొటో, వయస్సు, చిరునామా పత్రాలను జత చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే ఆన్‌లైన్‌లో నేషనల్ ఓటర్స్ సర్వీస్ పోర్టల్ ద్వారా కూడా ఫారం-6ను నింపి దరఖాస్తు చేసుకోవా లన్నారు. అలాగే ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు కూడా ఉంటే సంబంధిత పత్రాలను పూరించి దరఖాస్తులను సమర్పిస్తే సవరణ చేయడం జరుగుతుందన్నారు.

### ఆదరణ పథకానికి దరఖాస్తుకు

# గడువు పెంపు

రావికమతం : ఆదరణ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి గడువు పొడిగించినట్లు రావికమతం ఎంపిడిఒ జయప్రకాశరావు తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పథకానికి సంబంధించి జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోలేక పోవడంతో మరో మూడు రోజులు గడువు పెంచినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వెనుకబడిన తరగతులకు చెందిన కుల వృత్తుల వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మొదటి పేజీ తరువాయి

### కీలక ఆధారాలు సేకరించాం : ఏపీ డీజీపీ

ఒడిశా సరిహద్దు ఉంది. సరిహద్దు ప్రాంతంలో షెల్టర్ ఏర్పాటు చేసుకుని మావోయిస్టులు దాడికి పాల్పడ్డారని చెప్పారు. ఒడిశా డీజీపీతో మాట్లాడి సమన్వయం చేసుకుంటూ సరిహద్దు ప్రాంతాల్లో పటిష్ఠ నిఘా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

## కేంద్ర మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు

ఉద్యోగాలు వస్తాయని ఆశిస్తున్నారు. ఈ లక్ష్యంతోనే కొత్త విధానాన్ని రూపొందించామని కేంద్ర సమాచార మంత్రి మనోజ్ సిన్హా తెలిపారు.

**కొత్త టెలికాం పాలసీ ప్రధాన లక్ష్యాలు**

అందరికీ బ్రాడ్ బాండ్ సేవలను అందించడం.

5జీ టెక్నాలజీతో సెకనుకు 50 మెగా బిట్స్ (ఎంబీపీఎస్) వేగంతో బ్రాడ్బ్యాండ్ సేవలు.

తక్కువ ధరలకే డిజిటల్ కమ్యూనికేషన్ సేవలు.

సమాచార గోప్యతకు ప్రాధాన్యం. సురక్షితమైన బ్రాడ్‌బాండ్ సేవలు.

టెలికాం రంగంలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడం.

2020 నాటికి కొత్తగా 40 లక్షల ఉద్యోగాల కల్పన.

టెలికం రంగాన్ని అప్పుల ఊబి నుంచి బయటపడేయడం.

ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ డెవలప్‌మెంట్‌ఇండెక్స్‌లో భారత్‌ను టాప్ 50 దేశాల్లో ఒకటిగా నిలపడం. సురక్షితమైన, సరసమైన డిజిటల్ కమ్యూనికేషన్ సేవలను అందించాలనేది తమ లక్ష్యమని మంత్రి మనోజ్ సిన్హా తెలిపారు. 5జీ టెక్నాలజీ సాయంతో హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ సేవలను మెరుగుపర్చడం, అందుబాటు ధరల్లో సేవలను తీసుకురావడమే లక్ష్యమని ఆయన తెలిపారు. టెలికాం రంగంలో పెట్టుబడులను మరింతగా ఆకర్షించే ఉద్దేశంతో ఈ కొత్త పాలసీ తీసుకొస్తున్నట్లు చెప్పారు. మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలను ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదించింది. 5జీ లాంటి నూతన సాంకేతిక పరిజ్ఞానం సాయంతో హైస్పీడ్ బ్రాడ్ బ్యాండ్ సేవలను విస్తృతం చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దేశవ్యాప్తంగా అందరికీ అందుబాటు ధరలో ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ అభివృద్ధి చేయాలని నిర్దేశించుకుంది. సెకనుకు 50 మెగాబైట్ల వేగంతో 5జీ సేవలను విస్తృతం చేయాలని భావిస్తున్నారు. తద్వారా 2020 నాటికి దేశంలో 40 లక్షల ఉద్యోగాలు లభిస్తాయని అంచనా. ఈ విధానం కింద స్పెక్ట్రం ధరలను హేతుబద్ధీకరించడం మరో లక్ష్యం. తద్వారా అప్పుల్లో కూరుకుపోయిన టెలికం రంగాన్ని గట్టెక్కించడానికి కేంద్రం ప్రయత్నిస్తోంది.

## ఆధార్‌పై కోర్టు తీర్పు చరిత్రాత్మకమైనది

ఆధార్ ఎంతగానో అవసరమని తెలిపారు. ఆధార్ కారణంగా.. ప్రభుత్వం ఇప్పటికే రూ.90వేల కోట్ల రూపాయల వ్యయాన్ని ఆదాచేయగలిగిందని ఆయన వెల్లడించారు.

## అమెరికాలో పరిశ్రమ ప్రముఖులతో చంద్రబాబు సమావేశం

మేధస్సుకు సంబంధించిన పరిజ్ఞానాన్నివిద్యార్థులకు పరిచయం చేయాలని చెప్పారు. 'ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ క్లౌడ్ హబ్ పాలసీ 2018' పేరుతో ఏపీ ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక విధానాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ఆర్టిఫీషియల్ టెక్నాలజీ పరిశోధనకు అవసరమైన భూమిని ఏపీ ప్రభుత్వం తక్కువ ధరకే సమకూర్చుతుందని పరిశ్రమ ప్రముఖులతో సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## గిరిజన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

సహకార సంస్థలు, వైద్య, మహిళా, ఉద్యాన, మత్స్య, పశుసంవర్ధకశాఖల అధికారులతో రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎస్.ఎస్.రావత్‌తో కలిసి గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై వర్క్‌షాప్ నిర్వహించి సవివరంగా మంత్రి సమీక్షించారు.

గిరిప్రగతిలో భాగంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఆశ్రమ పాఠశాలల క్రీడా మైదానలు, గ్రామపంచాయితీ భవనాలు తీరుతెన్నులు, ఐటిడిఎ స్టేడియంలు, సంతల ఆధునీకరణ, ట్రాన్సిట్ హాస్టల్ ఎకామిడేషన్, గిరిసేవా కేంద్రాలు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించారు. ఆసుపత్రులు, పాఠశాలలకు మరమ్మతులు చేపట్టడం, మరుగుదొడ్లు, తాగునీరు, ప్రహరీగోడల నిర్మాణాలు తదితర మౌలిక వసతులను కల్పించాలన్నారు.

ఐటిడిఎ పాడేరు ఇన్‌ఛార్జి ప్రాజెక్టు అధికారి డి.కె.బాలాజీ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలోనే ప్రతిష్ఠాత్మకంగా, పర్యాటకంగా రూపుదిద్దుకునే విధంగా కాపులుప్పాడలో రూ.45కోట్ల వ్యయంతో అల్లూరి సీతారామరాజు మెమోరియల్ మ్యూజియం నిర్మాణం జరుగుతున్నదన్నారు.

ఈ వర్క్‌షాపులో జిసిసి యండి బాబూరావునాయుడు, జె.రవీంద్రబాబు, సీతంపేట, పాడేరు, పార్వతీపురం, రంపచోడవరం, చింతూరుల ప్రాజెక్టు అధికారులు, ఐటిడిఎ పరిధిలో గల పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇది పీఎం ఎస్-కిల్ ఇండియా

కాంట్రాక్టును అప్పగించారని ఆయన దుయ్యబట్టారు. దీని వల్ల ఎంతో నైపుణ్యం కలిగిన యువత ఇప్పుడు నిరుద్యోగులుగా మారి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.

ప్రధాని ఎస్-కిల్ ఇండియా కార్యక్రమం ద్వారా హాల్(హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్)కు రావాల్సిన రూ.30వేల కోట్లు లాక్కొని విమానాల తయారీలో ఎటువంటి నైపుణ్యాలు లేనటువంటి వ్యక్తికి ఇచ్చారు. దీని వల్ల గత 20ఏళ్లలో ఎన్నడూ లేనంతగా ఎంతో నైపుణ్యం కలిగిన యువత ఇప్పు డు తీవ్ర నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటోంది అంటూ రాహుల్ ట్వీట్ చేశారు.

రాఫెల్ డీల్‌తోపాటు విజయ్‌మాల్యా దేశం విడిచి పారిపోవడం వెనుకున్న మరిన్ని వాస్తవాలు త్వరలోనే బయటకొస్తాయని నిన్న రాహుల్ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. పేద ప్రజలను, అమరవీరుల కుటుంబాలను దోచుకుని వారిని అవమానించిన వారిని చట్టం ముందు నిలబెడతామంటూ రాహుల్ పేర్కొన్నారు.

## చంద్రబాబు-లోకేష్ అవినీతిపై ఆధారాల్లేవు

చెప్పింది. దీంతో పిటిషనర్ తన వ్యాజ్యాన్ని వెనక్కి తీసుకున్నారు. ఆధారాలు లేకుండా పిటిషన్ ఎలా వేస్తారని పిల్ వేసిన వ్యక్తిని కోర్టు ప్రశ్నించింది. ఈ పిటిషన్ రాజకీయంగా వేసిన పిటిషన్‌లా ఉందని పేర్కొంది. రాజకీయాలు బయట చూసుకోవాలని, కోర్టు సమయాన్ని వృథా జేయవద్దని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

# నిలువ నీడ లేదు



వన్ టౌన్ : సంఘీభావ యాత్రలో భాగంగా దక్షిణ నియోజకవర్గ పరిధిలోని కొంతమంది వృద్ధ మహిళలు డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి కి తమగోడు వెళ్లబుచ్చుకున్నారు.తమకు నిలువ నీడ లేదని ప్రభుత్వం నుంచి సహాయం లేకుండా పోయిం దని , నాయకులు తమమొర ఆలకించడాం లేదని అన్నారు.ముఖ్యంగా కాల్యుసం వల్ల అనారోగ్యంతో బాధపడుతున్నమన్నారు.

వెంటనే డాక్టర్ రమణమూర్తి స్పందించి ఇక నుండి మీకు తోడుగా నేను ఉంటాను అని , మీ ఆరోగ్యం నా భాద్యత అని ఎప్పుడు ఆరోగ్య సమస్యలు వచ్చిన వెంటనే మా కళా హాస్పిటల్లో ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు.

# జిల్లాలో జ్వరాలు తగ్గుముఖం పట్టాయి

**- ప్రణాళికలు పటిష్టంగా అమలు చేస్తున్న ఫలితాలు కనిపిస్తున్నాయి**

**- కెజిహెచ్‌లో 20 పడకల వార్డును ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్**

విశాఖపట్నం : జిల్లాలో మలేరియా, డెంగ్యూ జ్వరాలు తగ్గుముఖం పట్టాయని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. జ్వరాలతో బాధపడే వారికి ప్రత్యేక వైద్య సేవలు అందజేసేందుకు కెజిహెచ్‌లో ఏర్పాటు చేసిన 20 పడకల వార్డును బుధవారం ఆయన ప్రారంభించారు. రోగులకు వార్డులో ఏర్పాటు చేసిన సౌకర్యాలను, వైద్యసేవలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లాలో పారిశుధ్య పరిస్థితుల మెరుగుకు, జ్వరాల నియంత్రణకు పటిష్టంగా అమలుచేస్తున్న ప్రణాళికల ఫలితాలు కనిపిస్తున్నాయన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా జ్వరాలు తగ్గుముఖం పట్టాయని, గతంలో రోజుకు 10-15 మంది జ్వరాలతో బాధపడుతూ కెజిహెచ్‌కు రావడం జరిగేదని, ప్రస్తుతం అది 3-4 కు తగ్గిందన్నారు.. కెజిహెచ్‌కు వచ్చే జ్వర పీడితులకు ప్రత్యేక వైద్యసేవలు అందజేసేందుకు ప్రత్యేకంగా 20 పడకలతో జ్వరాల వార్డును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో



కెజిహెచ్ సూపరింటెండెంట్ డా.ఎ.అర్జున్, ఆర్ఎంఓ శాస్త్రి, పలు విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పర్యటించిన సీతారాం



అనకాపల్లి : అనకాపల్లి జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారం బుధవారం గ్రామాల్లో పర్యటించారు. అనకాపల్లి మండలంలో సిహెచ్ఎన్ అగ్రహారం, కొప్పాక, కూండ్రం, తుమ్మపాల, కశింకోట మండలంలో, అచ్చెర్ల, తాళ్లపాలెం, గ్రామాల్లో పర్యటించి గ్రామస్తులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు. కూండ్రం గ్రామంలో ఆయన సొంత నిధులతో నిర్మించిన బోరును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లైయాష్ బ్రిక్ ఇండస్ట్రీలకు ఫ్లైయాష్ సరఫరా చేయాలి : జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: జిల్లాలోనున్న సుమారు 200 ఫ్లైయాష్ బ్రిక్ ఇండస్ట్రీలకు తగినంత పరిమాణంలో ఫ్లైయాష్ సరఫరా చేయాలని ఎన్‌టిపిసి అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమల అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో లక్ష్మీ నారాయణ, ఏపిఐఐసి జోనల్ మేనేజర్లు, పలు పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 39వవార్డులో పలు సమస్యలను పరిష్కరించాలి

**ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు**



విశాఖపట్నం : 39వవార్డులో పలు సమస్యలను పరిష్కరిం చాలని బుధవారం ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా 39వవార్డు నరసింహనగర్‌లో మద్రిపాలెం సర్వే నెంబర్-79 ప్రభుత్వ భూమిని ఆక్రమించి కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉత్తర నియోజక వర్గం శాసనసభ్యులు పి.విష్ణుకుమార్ం ాజు అధికారులను ఆదేశించారు. అదే రోడ్డులో ప్రైవేట్ పాఠశాల ఆవరణలో రోడ్లకు మరమ్మతులను చేపట్టి వేగ నియంత్రణ నిరోధకాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన ఏసీపీ అమ్మాజీరావుకు వారం రోజుల్లో ప్రజలకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాలు నిర్మించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఆయనకు వినతిపత్రం అందజేశారు. పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా గ్రంధాలయానిన కూడా ఏర్పాటు చేయాలని తెలిపారు. అదేవిధంగా శంకుస్థాపన చేసిన రోడ్లు పనులు వేగవంతం చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు తెలియజేశారు. ఉత్తర నియోజకవర్గం పరిధిలో గెడ్డల ఆధునికీకరణకు రూ.80కోట్లు మంజూరు చేశారని, ఒక్క 39వవార్డులో రూ.55లక్షలు కేటాయించారని అన్నారు. మాధవధారలో గల శ్రీ మాధవస్వామి కల్యాణ మండపంలో నిర్మాణంలో ఉన్న మహిళా భవన్ త్వరగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర తెలుగు యువత ఉపాధ్యక్షులు సనపల వరప్రసాదం, 39వవార్డు బీజేపీ అధ్యక్షులు సనపల రామకృష్ణ, బీజేపీ మహిళా నాయకురాలు టి.పద్మజ, ఈఈ నర్సింహారావు, ఏఈ గుప్తు, నర్సింగనగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పప్పల రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచితంగా కృత్రిక కాళ్లు, చేతులు పంపిణీ

**28,29 తేదీలలో శిబిరాలు ఏర్పాటు**

**20వవార్డు, రాజస్థాన్ సాంస్కృతిక మండలి సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే వాసుపల్లి**



విశాఖపట్నం: దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ కాళ్లు, చేతులు పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తెలిపారు. ఈనెల 28, 29తేదీల్లో విశాఖదక్షిణం 20వవార్డు రాజస్థాన్ సాంస్కృతిక మండలిలో శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. దివ్యాంగులు శిబిరానికి విచ్చేసి పేర్లు నమోదు చేసుకుని కృత్రిమ కాళ్లు, చేతుల కొరకు కొలతలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కొలతలు ఇచ్చిన వారికి మాత్రమే నవంబర్ 17న కృత్రిమ కాళ్లు, చేతులు అమర్చడం జరుగుతుందన్నారు.

ఉదయం 9గంటల నుంచి ఈ శిబిరం వుంటుందని, దివ్యాంగు లందరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శిబిరానికి వచ్చి పేర్లు నమోదు చేసుకోవాలనుకునేవారు వారితో పాటు ఆధార్‌కార్డు జెరాక్స్, పాస్‌పోర్టు సైజ్ ఫోటోను తీసుకురావాలన్నారు. ఇతర వివరాలకు రాజస్థాన్ సాంస్కృతిక మండలి : 0891-2566461, ఎంఆర్ వర్మ: 98480 69524లను సంప్రదించాలని కోరారు.

# బూత్ కమిటీ సభ్యులు ఎన్నికలలో సైనికుల్లా పనిచెయ్యాలి



అనకాపల్లి : రానున్న ఎన్నికలలో బూత్ కమిటీ సభ్యులు తెలుగుదేశం పార్టీ గెలుపుకు సైనికుల్లా పనిచేయాలని అనకాపల్లి శాసన సభ్యులు పీలా గోవిందసత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం జార్జిక్లబ్ ఆవరణలో బూత్ కమిటీ కన్వీనర్లు శిక్షణా తరగతిలో ఆయన మాట్లాడారు. గెలుపు ఓటమిలను ప్రభావితం చేసే సత్తా బూత్ కమిటీలకు ఉందన్నారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం 29 కోట్లతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న బాపుజగజ్జీవనరావు జయంతి రోజున సృజల శ్రవంతి ప్రాజెక్టును అక్టోబర్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేయనున్నారని ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ అన్నారు. తెలుగుదేశం తరహాలో దేశంలో ఏ పార్టీలో కూడా, శిక్షణా తరగతులు నిర్వహించలేదని, ఆ ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ పార్టీని స్థాపించిన దగ్గర నుంచి, ప్రతీ ఏటా గండికోటలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ శిక్షణాతరగతులు జరుగుతున్నాయన్నారు. మా తండ్రి పీలా మహాలక్ష్మినాయుడు సర్పంచ్‌గా ఎంతో అనుభవం ఉందని, మా కుటుంబం యావత్తు తెలుగుదేశం పార్టీలోనే అంచలంచెలుగా ఎదిగామని, పెందుర్తి నియోజకవర్గంలో స్వర్గీయ ద్రోణం రాజు సత్యనారాయణ తర్వాత అంతటి పేరు ప్రతిష్టలు ఉన్న మా తండ్రి గారు సర్పంచ్‌గా 1400 గృహాలు కట్టించి, ఇవ్వడం జరిగిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగనంతా అభివృద్ధి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిందని, ఆయన అన్నారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి అయ్యన్నపాత్రుడు అనకాపల్లి నియోజకవర్గానికి ఇచ్చినన్ని నిధులు ఏ నియోజక వర్గానికి ఇవ్వలేదన్నారు. కోట్లాది రూపాయలతో బర్రెల గ్రౌండ్లు అభివృద్ధి చేసామన్నారు. రూరల్ గ్రామాలు పట్టణాలతో సమానంగా, రోడ్లు డ్రైనులుతో కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసామన్నారు. లక్ష్మీదేవిపేట, ఫ్లైఅవర్ బ్రిడ్జి నిర్మాణానికి 54 కోట్లు మంజూరు చేసారన్నారు. ఆర్ అండ్ బి బంగ్లా నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసారన్నారు. అలాగే, రూరల్ గ్రామంలో ఉన్న, అన్ని పాఠశాల భవనాలు మరామత్తులకు ప్రహరీ గోడల నిర్మాణానికి మరో 49 కోట్లు మంజూరు చేసారన్నారు. 280 కోట్లతో పోలవరం ప్రాజెక్టు పనులు నియోజకవర్గంలో ప్రారంభించారని, త్వరలో నియోజకవర్గంలో పంటలకు నీరు పారే విదంగా, చర్యలు తీసుకుంటారని అన్నారు. తీడా, అడ్డాం, తాళ్లపాలెం, అనకాపల్లి, గ్రామాల రైతులకు గోదావరి నీరు పంటలకు పారుతుంటే, ఎంత సంతోషదాయకమైన విషయమో అని, ఆయన కొనియాడారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి రానన్ని నిధులు సిఎం రిలీఫ్ ఫండ్ నుండి తీసుకువచ్చి పేద ప్రజలకు పంపిణీ చేసామన్నారు. అలాగే, కశింకోటలో కుంచాల చెరువులో 39 కోట్లతో నిర్మిస్తున్న మంచినీటి పథకం త్వరలో ప్రారంబిస్తారని ఆయన అన్నారు. రూపాయి ఖర్చు లేకుండా, ఇంటింటికి పైపులైను ద్వారా, త్రాగునీరు సరఫరా చేసే పథకానికి, భారీ నిధులతో శ్రీకారం చుట్టామని, త్వరలో ప్రారంభిస్తామని అన్నారు.

పట్టణంలో 59 కోట్లతో అనేక సీసీ రోడ్లు, నిర్మించామని, మరళా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, 159 కోట్లు రోడ్లుకు మంజూరు చేసారని, దీంతో పట్టణం, రూరల్ గ్రామాలు కూడా, మిగిలిన రోడ్లన్నీ పూర్తి అవుతాయని ఆయన బరోసా ఇచ్చారు. వచ్చే ఎన్నికలలో విజయం కోసం, సైనికుల్లా యుద్దరంగంలో అడుగుపెడుతున్నామని, విజయం కోసం పోరాటం చేయాలని, ఆయన పిలుపునిచ్చారు. దేశంలో వెస్ట్ బెంగాల్ 37 సంవత్సరాలు, సింగపూర్ 59 సంవత్సరాలు ఒకే పార్టీ నేటి వరకు పాలిస్తూ వస్తుందని అదే తరహాలో ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పటికీ తెలుగుదేశంపార్టీయే అధికారంలో ఉండే విదంగా, కార్యకర్తలు బూత్ కమిటీ సభ్యులు నాయకులు, సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీశ్వరరావు, డాక్టర్ సత్యవతి, డాక్టర్ నారాయణరావు, మళ్ల సురేంద్ర, మలసాల రమణారావు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 29న వ్యాసరచన పోటీలు

భీమునిపట్నం : ఈనెల 29న గాంధీ జయంతిని పురస్కరించుకుని యువభారత్ భీమిలి శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు స్థానిక జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈనెల 29న నిర్వహించనున్నట్లు యువ భారత్ భీమిలి శాఖ కన్వీనర్ సంకురుభుక్త జోగా రావు తెలిపారు. గాంధీ జీవితం నేటి సమాజానికి ఆవశ్యకత అనే అంశంపై పోటీలు నిర్వహించనన్నట్లు తెలిపారు.

# నూకాంబిక ఆలయంలో కాంక్రీటు పనులు



అనకాపల్లి : పట్టణంలోని నూకాంబిక అమ్మవారి ఆలయంలో కాంక్రీటు పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. అనకాపల్లి శాసన సభ్యులు పీలా గోవిందసత్యనారాయణ శాసన సభ్యుని కోటా నుండి కోటీ రూపాయలు విడుదల చేసారు.

అందులో 50 లక్షల రూపాయలతో కాంక్రీటు పనులు చేపట్టేందుకు నిర్ణయించారు. అందులో భాగంగా, ఆలయ కార్యనిర్వాహణాధికారి సుజాత అభివృద్ది కమీటీ సభ్యులు మాజీ ఆలయ చైర్మన్ కొణతాల వెంకటరావు, తదితరులు బుధవారం శంకుస్దాపన చేసారు. ఈ పనులు అనకాపల్లి పంచాయితీ రాజ్, శాఖ పరివేక్షణలో జరుగుతుందని ఈసందర్భంగా వెంకటరావు చెప్పారు.

ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఏఈ చంద్రశేఖర్, నూకాంబిక ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ 86వ జన్మదినోత్సవం సందర్బంగా

# విద్యార్థులకు పలకలు, బలపాలు పంపిణీ

విశాఖపట్నం : ఘనంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జన్మదిన వేడుకలు. దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ 86వ జన్మదినోత్సవం సందర్భంగా బుధవారం 31వ వార్డు ప్రాథమిక పాఠశాల బాల్యం విద్యార్థులకు పలకలు, బలపాలను నగర కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్, ఉత్తర నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కె గోపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్మోహన్‌సింగ్ విద్యా వేత్త, సేవలలో అనుభవం కలిగిన వ్యక్తి అన్నారు. ప్రపంచంలో ఇటువంటి ప్రధానమంత్రి ఎక్కడా లేరన్నారు.

ఆయన ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు అనేక ఆర్థిక సంస్కరణలు చేశారని, తద్వారా దేశ పురోభివృద్ధికి తోడ్పడ్డారని అన్నారు. దశాబ్దకాలంగా ప్రధానమంత్రిగా దేశ అభివృద్ధికి బాటలు వేస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేశారని చెప్పారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిం చామని, మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని గోపాల్‌రెడ్డి అన్నారు. కార్య క్రమంలో స్థానిక మహిళా నేత బి.మధుర, ప్రధాన ఉపాధ్యా యురాలు వేలంగిని, ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు పలకలు, బలపాలు పంపిణీ చేస్తున్న గోపాల్‌రెడ్డి

### చేతివృత్తి లబ్ధిదారుల దరఖాస్తుల స్వీకరణ గడువు పెంపు

యలమంచిల రూరల్ : ప్రభుత్వం చేతి కులవృత్తుల సంక్షేమానికి 70శాతం సబ్సిడి పై 30వేల వరకూ వస్తువులను మంజూరు నిమిత్తం దరఖాస్తు చేసుకున్న వారంతా మున్సిపల్ కార్యాలయానికి అంద జేయాలని మెప్మా ప్రతినిధి లలిత తెలిపారు. ఈ మేరకు ఆమె విలేకరులతో మాట్లాడుతూ కార్పెంటర్, చాకలి, కల్లుగీత, టైలరింగ్, పాలవ్యాపారం వారి నుంచి దరఖాస్తులు కోరగా మున్సిపాలిటీ పరిధిలో 360 టార్గెట్‌కు కేవలం 140 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ముడి సరుకులు అందిపుచ్చు కునేందుకు దరఖాస్తు చేసుకున్న మున్సిపల్ కార్యాలయానికి అంద జేయాలని తెలిపారు.




రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## అక్టోబర్ 7న భువనేశ్వరి అమ్మవారికి అంకుడు పత్రితో ఆదివాసం



విశాఖపట్నం : సబ్బవరం మండలం, యాతపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో వెలసియున్న భువనేశ్వరి దేవి అమ్మవారికి అక్టోబర్ 7వ తేదీన ఆదివాస మహోత్సవాన్ని అంకుడు పత్రితో నిర్వహించ నున్నట్లు శ్రీ భువనేశ్వరీ దేవీ సంస్థాన్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఓంకార రుషి తెలిపారు. అక్టోబర్ 7వ తేదీన అమ్మవారి దివ్య శిలా విగ్రహానికి అంకుడు పత్రితో యదా తథంగా మంగళస్నానాలు, ఈ అంకుడు పత్రితో ఆదివాస మహోత్సవాన్ని నిర్వహిస్తామని తెలిపారు. అంకుడు పత్రితో క్రిమి రోగం నివారణ అవుతుందని సమస్త రోగాలకు నయం చేకూర్చి దేహంలోని దుష్టద్రవ కూటమిని కరిగిస్తుంది. సర్వాంగములకు మందుగా ఉపయోగపడుతుందని ఓంకార్ రుషి తెలిపారు. అలాగే భక్తులు పంచామృతాలు, చీర, కుంకుమ తెచ్చుకొని అమ్మవారికి సమర్పించి అమ్మ కృపకు పాత్రులు కాగలరని ఓంకార రుషి వివరించారు.

## జనసేన సభ్యత్వాలకు ఆదరణ



విజయనగరం : జనసేన పార్టీ సభ్యత్వశిబిరాన్ని 11వ వార్డు, ఎలుగుబంటివారి వీధిలో జనసేన పార్టీ సీనియర్ కార్యకర్త త్యాడ రామకృష్ణారావు (బాలు) నిర్వహించారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ జిల్లా కోఆర్డినేటర్లు లోకంప్రసాద్, గడసాల అప్పారావు సూచనలతో ఈ సభ్యత్వ శిబిరాలను నిర్వహిస్తున్నామని ఈ శిబిరాలకు మంచి స్పందన వస్తుందని ముఖ్యంగా యువతీ యువకులతో పాటు జనసేన సిద్ధాంతాలు నచ్చే పెద్దలు కూడా ముందుకు రావడం గమనార్హమని అన్నారు.

## డెంగ్యూ ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు

నర్సీపట్నం : డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలకుండా మున్సిపల్ అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ చింతకాయల అనిత, వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం కొన్ని వార్డుల్లో డెంగ్యూ జ్వరాలు విజృంభిస్తున్నాయన్నారు. వార్డుల్లో చెత్తా చెదారం నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు.

కాలువల్లో ఫాగింగ్‌తో పాటు బ్లీచింగ్ చల్లాల న్నారు. డెంగ్యూ పై వార్డుల్లో అవగాహన కల్పిం చాలన్నారు.

వార్డుల్లోని అన్ని అవసరాలను తెలుసుకొని తీరుస్తున్నామన్నారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర, హౌసింగ్ బోర్డు డైరెక్టర్ చినరమణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయండి : ఎమ్మెల్యే మీసాల గీత



విజయనగరం : శ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతరనాటికి పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని విజయనగరం శాసనసభ్యురాలు మీసాల గీత మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఛాంబర్‌లో మున్సిపల్, ఆర్ అండ్ బి, వుడా అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబటిసత్రం, గూడ్‌షెడ్, మయూరి జంక్షన్, గుమ్చి, వుడాకాలనీ, ధర్మపురి తదితర రోడ్ల విస్తరణ పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏ తేదీనాటికి పనులను పూర్తిచేస్తారో స్పష్టంగా తెలియజేయాలని కాంట్రాక్టర్లుకు సూచించారు. అదే విధంగా పైడిమాంబ జాతరను దృష్టిలో పెట్టుకుని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ పార్లమెంటు సభ్యులు అశోక్ గజపతిరాజు సూచించిన పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పండుగను ఘనంగా నిర్వహిస్తామన్నారు. పట్టణ ప్రజలు పురపాలక సంఘం చేస్తున్న అభివృద్ధి పనులను గమనించడంతో పాటు పూర్తిస్థాయిలో సహాయసహకారాలను అందిస్తున్నా రన్నారు. అన్నిశాఖలను సమన్వయం చేస్తూ విస్తరణ పనులను వేగవంతం చేస్తామన్నారు. కాంట్రాక్టర్లు సమావేశంలో తెలియజేసిన తేదీనాటికి పనులు పూర్తి చేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అత్యవసర మీటింగ్ ఏర్పాటు చేసి పండగకు సంబంధించిన పనులను కౌన్సిలర్లతో చర్చించి, పండగనాటికి పనులు పూర్తయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు పారదర్శకంగా పాలన అందించడమే తమ లక్ష్యమన్నారు. రాజకీయ పార్టీలు ప్రజలకు జవాబుదారీగా ఉండవలసిన అవసరం ఉందన్నారు. షో వర్కు చేసే సంస్కృతి తమకు లేదన్నారు. నాణ్యతతో కూడిన అభివృద్ధి పనులను చేపడతామన్నారు. అనధికార ప్లెక్సీలను తొలగించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు రోడ్లు త్రవ్వకుంటూ వెళ్లిపోతే, ప్రమాదాలు సంభవించి నప్పుడు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. రాజకీయ పార్టీలన్నీ విచక్షణతో ఆలోచించి ప్లెక్సీల నియంత్రణకు సహకరిం చాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ మాట్లాడుతూ రోడ్ల విస్తరణ పనులను వేగవంతం చేసి అమ్మవారి పండుగ నాటికి పట్టణాన్ని సుందరంగా తయారుచేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. కాంట్రాక్టర్లు పనులను త్వరితగతిన పూర్తి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. సగంసగం పనులు వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయాన్ని కాంట్రాక్టర్లందరూ గ్రహిం చాలన్నారు. అలాగే సెంట్రల్ లైటింగ్ స్తంభాలకు పెయింటింగ్ వేయించడానికి చర్యలు తీసుకుంటు న్నామన్నారు. పెద్దచెరువు శుద్ధీకరణకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటు న్నామన్నారు. రెండుమూడు నెలల్లో పూర్తిస్థాయిలో నీటిని అందిస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్ మాట్లాడుతూ 279 జీవోకు వ్యతిరేకంగా పారిశుద్ధ్య కార్మికులంతా సమ్మెలో ఉండడంతో పట్టణంలో కొంత పారిశుద్ధ్యం లోపించిన సంగతి వాస్తవమేనన్నారు. కార్మికులకు ఉపయోగకరమైన జీవోకు వ్యతిరేకంగా సమ్మెచేయడం బాధాకరమన్నారు.

పోలీసుల సహకారంతో ప్రైవేటు వర్కర్లను ఏర్పాటు చేసి పారిశు ద్ధ్య పనులను 75 శాతం చేపడుతున్నామన్నారు. పట్టణంలో పారిశు ద్ధ్యం మెరుగుదలకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, ఎలక్ట్రికల్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, పలువురు కాంట్రాక్టర్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఈనెల 29, 30 తేదీల్లో బూత్ స్థాయి శిక్షణ తరగతులు

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యడ్ల ఆదిరాజు

విజయనగరం : సెప్టెంబర్ 29న పార్వతీపురం పరిధిలో గల పార్వతీపురం, కురుపాం, సాలూరు, బొబ్బిలి అసెంబ్లీ నియోజక వర్గాల కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి శిక్షణ తరగతులు పార్వతీపురం లైన్స్ క్లబ్‌లో, సెప్టెంబర్ 30న విజయనగరం పరిధిలో గల గజపతినగరం, విజయనగరం, నెల్లిమర్ల, చీపురుపల్లి అసెంబ్లీ నియజకవర్గాల కాంగ్రెస్ పార్టీ బూత్‌స్థాయి శిక్షణ తరగతులు నెల్లిమర్ల రామతీర్థం జంక్షన్‌లో గల ఫంక్షన్‌హాల్‌లో జరుగుతాయని జిల్లా పార్టీ అధ్యక్షులు యడ్ల ఆదిరాజు పేర్కొన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 29, 30 తేదీల్లో ఈ శిక్షణ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ ఒంటరిగా పోటీ చేయడం జరుగుతుందన్నారు. అక్టోబర్ 2 నుండి 28 వరకు ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ, ప్రతి ఇంటి నుండి 1 రూపాయి నిధులు సేకరించడం జరుగుతుందన్నారు. అదే విధంగా అక్టోబర్ 31న మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి నుండి నవంబర్ 19న ఆమె 101వ జయంతి వరకు ఇందిరమ్మ రాజ్యం - ఇంటింట సౌభాగ్యం కార్యక్రమం చేపట్టడం జరుగుతుం దన్నారు. అందులో భాగంగా సెప్టెంబర్ 29, 30న జిల్లా, మండల, పట్టణ బూత్ కమిటీ ఏర్పాటు చేసి, ఎన్నికలకు సిద్ధం కావాలని పేర్కొన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికులుగా పనిచేయాలన్నారు. టిడిపి, వైఎస్ ఆర్‌సిపి, బిజెపి మూడు పార్టీలు రాష్ట్రానికి అన్యాయం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బొంగ భానుమూర్తి, డోల శ్రీనివాస్, గంట్రేటి సత్యనారాయణ, సనమునేటి శ్రీనివాస్, లంక సూరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## 28న ఔషధ దుకాణాల బంద్

విజయనగరం :ఔషద నియంత్రణ చట్ట సవరణ వ్యతిరేకిస్తూ ఈనెల 28న శుక్రవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఔషద దుఖాణాల బంద్‌ను విజయవంతం చేయాలని జిల్లా ఔషద వ్యాపారుల సంఘం అధ్యక్షుడు జి.సూర్యనారాయణ విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బుధవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో ఆన్‌లైన్‌లో ఔషదాలను విక్రయించేలా కేంద్ర ప్రభుత్వం ఔషద నియంత్రణ చట్టాన్ని నవరించేందుకు చేపడుతున్న చర్యలకు వ్యతిరేకంగా అఖిల భారత ఔషద విక్రయదారుల సంఘం పిలుపుమేరకు తాము ఈ బంద్‌ను నిర్వహిస్తున్నామన్నారు. శు క్రవారం దేశ వ్యాప్తంగా చేపడుతున్న ఈ బంద్‌లో జిల్లాలోని ఔషద దుఖాదారులంతా పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సీమాంధ్ర ఔషద విక్రయదారుల సంఘం మద్దతులో చేపడుతున్న ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా జిల్లలో సంఘ సభ్యులు ప్రతీ ఒక్కరూ పాటించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ చట్ట సవరణల వల్ల యువత దురలవాట్లకు అలవాటుపడే మందులు విచ్చలవిడిగా లభ్యమయ్యే అవకాశం ఉందన్నారు. అలాగే మందుల నాణ్యతకు బరోసా ఉండబోదన్నారు. ఈ ఆన్‌లైన్ విక్రయాలు కారణంగా మన రాష్ట్రంతో పాటు దేశ వ్యాప్తంగా లక్షలాది మంది వ్యాపారులు, సంబంధిత కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అన్ని అనర్ధాలకు కారణమైన ఔషద నియంత్రణ చట్ట సవరణను కేంద్ర ప్రభుత్వం తక్షణం విరమించు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. తమ డిమాండ్లపై కేంద్ర ప్రభు త్వం దిగిరాకుంటే భవిష్యత్‌లో సంఘపరంగా తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామన్నారు. శుక్రవారం చేపట్టనున్న నిరసన కార్యక్రమంలోసంఘ జిల్లా కార్యదర్శి బి.అశోక్, కోశాధికారి జామి గణేష్‌తో పాటుసంఘ ప్రతినిధులు పాల్గొననున్నారు.

## ప్రాజెక్టుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్



విజయనగరం : విజయనగరం జిల్లాకు నీటిపారుదల శాఖ ఎంతో ముఖ్యమైనదని, నీరుపారుదల శాఖ ద్వారా చేపడుతున్న వివిధ ప్రాజెక్టుల పనులు త్వరితగతిన పూర్తి చేసి జిల్లాకు సాగునీరందించాలని జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్ నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన నీటిపారుదల శాఖ సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నీటిపారుదల శాఖ ద్వారా చేపడుతున్న మేజర్ నీటిపారుదల ప్రాజెక్టులు, మైనర్ నీటి పారుదల ప్రాజెక్టులు, బేలన్సింగ్ రిజర్వాయర్ల పనులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందించాలని ఆయన సూచిం చారు. నీటిపారుదల శాఖపై ప్రతీ వారం సమీక్షా సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.పనులు పూర్తయిన వాటికి నిధులు త్వరితగతిన మంజూరు చేసినట్లయితే కాంట్రాక్టర్‌లు పనులు వేగంగా చేయడానికి అవకాశం కలుగు తుందని ఆయన తెలిపారు. జెఇఇ మనసుపెట్టి పనిచేయాలని, అధికారి వారిగా ప్రతీవారం ర్యాంకు ఇవ్వడం జరుగుతుందని, లోర్యాంకులు వున్నవారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. చెక్‌డ్యాములు, పర్క్యులేషన్ ట్యాంకులు ఎక్కడ అవసరమైతే అక్కడ నిర్మించాలని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో ప్రస్తుతం వున్న ప్రాజెక్టుల ద్వారా ఎన్ని ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందో, ప్రస్తుతం నిర్మించబోయే ప్రాజెక్టుల ద్వారా ఎన్ని ఎకరాలకు నీరు అందజేస్తారు, మిగిలిన భూమికి ఏవిధంగా నీరు అందజేస్తారో సవివరంగా ప్రణాళిక రూపొందించి సమర్పించాలని ఆయన తెలిపారు. ఎఇల వారీగా చేపట్టిన పనులు సాధించిన లక్ష్యాలను కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఎస్.ఇ. నాగేశ్వరరావు, డిఇలు, జెఇఇలు, ఎఇఇలు తదితరులు పాల్గొన్నారు.

## బూత్‌స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

### ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు భవాని నాగేంద్ర ప్రసాద్



విజయనగరం : కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేయడంలో సేవాదళ్ పాత్ర కీలకమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు భవాని నాగేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు పతివాడ రాజు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు భవాని నాగేంద్ర ప్రసాద్ మాట్లా డుతూ కాంగ్రెస్‌లో సేవాదళ్ పాత్ర కీలకమని, సేవాదళ్ కార్యకర్తలు2019 సార్వత్రిక ఎన్నికల్లో ఎఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేయడానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఎఐసిసి సేవాదళ్ జాతీయ కార్యదర్శి భీమా శంకర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోదీ, బిజెపి సేవ పేరుతో ప్రజలని మోసం చేస్తున్నారని...

అందుకు ఉదాహరణ స్వచ్ఛభారత్ కార్యక్రమంకేవలం ప్రకటనలకు పరిమిత మైందని, దేశంలోఅవినీతి తారస్థాయికి చేరిందని అందుకు ప్రత్యక్ష ఉదాహరణ రాపిల్ యుద్ధ విమానాల కొనుగోలని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ నాయకులు మల్లేష్, సర్వీన్ ఖాన్, చెన్నా అప్పారావు, డిసిసి అధ్యక్షులు యడ్ల ఆదిరాజు, బొంగ భానుమూర్తి, డోల శ్రీనివాస్, సనమనేటి శ్రీనివాస్, లంక సూరి అప్పారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 39వవార్డులో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్త కె.కె.రాజు పర్యటన



మాధవధార : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్. జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర 3000 వేల కిలోమీటర్ల అయిన సంద ర్భంగా 39వవార్డులో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్త కె.కె.రాజు వార్డులో బుధవారం పర్యటిం చారు. ఈ సందర్భంగా 39వవార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ యువజన నాయకులు నంబాళ్ళ ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర నిర్వహిం చారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వైఎస్.జగ న్మోహన్‌రెడ్డి 3000 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి ఎంతో మంది పేదప్రజల సమస్యలను తెలుసు కున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ మహిళా నాయకురాలు పప్పల సునీత, దమయంతి, పైడి శ్రీనువాసరావు, పైడి ప్రతాప్, రెయ్యి వెంకటరమణ, శరత్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సాహితీ చక్రవర్తి చిలకమర్తి

- డాక్టర్ జక్కు రామకృష్ణ

విజయనగరం: చిలకమర్తి లక్ష్మీనరసింహం తెలుగు సాహితీ చక్రవర్తి అని తెలుగుభాషా పరిరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ జక్కు రామకృష్ణ అన్నారు. సమితి ఆధ్వర్యంలో చిలకమర్తి జయంతిని పురస్కరించుకుని కొత్త అగ్రహారం గీతాంజలి విద్యా సంస్థలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ 1899లో చిలకమర్తి రాజమండ్రిలో హిందూలోకల్ సెకండరీ స్కూల్ ప్రారంభించగా 10 ఏళ్ళ తరువాత ఆ పాఠశాలకు హితకారిణి అనే పేరును పెట్టి కందుకూరి వీరేశలింగం పంతులు నడిపారని అన్నారు. వేమన, భారవి, భర్తృహరి, తుకారాం, విక్రమార్కుడు, వాషింగ్టన్, ఖడ్గతిక్కన తదితరుల గురించి చమత్కారమంజరి అనే రచన గావించారని అన్నారు. గురునానక్, గురు గోవింద్‌సింగ్, సమర్ధ రామదాసు, సిద్దార్థ, విష్ణు వర్ధన, రామకృష్ణ పరమహంస, వివేకానందుడు, కాళిదాసుల జీవిత చరిత్రలను కూడా రాసారని అన్నారు.

**DMK ITI (p)**
TRADES: Electrician & Fitter Scholorship for Eligible Candidates
Note: **అతి తక్కువ ఫీజులకు సీటు ఇవ్వబడును**
Sabbavaram, Visakhapatnam (Dt.) 531035
Contract: 83090 08289

**APOSS** (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్)
Direct: SSC & Inter ( Any group ) One Sitting pass Guarantee, DMK Junior College, Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

**SREE KUSUMA HARANATH COLLEGE OF EDUCTION (D.ED.,)**
2017-19 Batch సీట్లు అతి తక్కువ ఫీజులకు ( 1 సం. కలిసొచ్చును )
2017-19 Batch సీట్లు కూడా అతి తక్కువ ఫీజులకు ఇవ్వబడును.
Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

## ఆధునిక హంగులతో వాషింగ్ మెషీన్లు, ట్రాలీ స్పీకర్లు, ఎల్‌ఈడీ టీవీలు ప్రవేశపెడుతున్న ఎయిసెన్ కంపెనీ

విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్‌లో ఆధునిక హంగులతో వాషింగ్ మెషీన్లు, ట్రాలీ స్పీకర్లు, ఎల్‌ఈడీ టీవీలు ఎయిసెన్ కంపెనీ మార్కెట్ లోకి ప్రవేశపెడుతోంది. విశాల్ వీడియో అండ్ అప్లయన్సెస్ (వి.వి.ఎ.పి.ఎల్) ద్వారా ప్రమోట్ చేయబడి రూ.1200 కోట్ల ఉత్పాదన వ్యయంతో నొయిడాలో వీటిని తయారుచేసింది. ఎయిసెన్ కంపెనీ 2014లో మొట్టమొదటిసారిగా ఉత్తర్ ప్రదేశ్ లో రూమ్ ఎయిర్ కూలర్లను మార్కెట్ లో విడుదల చేసింది. వెనువెంటనే ORG-JFK పేరుతో బ్రాండెడ్ ఉత్పత్తులు ప్రవేశపెట్టింది. నాటినుంచి నిరంతరాయంగా దేశంలోని అన్ని ఇతర ప్రాంతాలకు విస్తరించింది. నేడు 12 రాష్ట్రాలలో తమ వ్యాపారం కొనసాగిస్తోంది. 2017లో ఎల్‌ఈడీ టీవీలు మరియు స్పీకర్ సిస్టమ్ లు విస్తృత పరిచింది. 2018నాటికి వాషింగ్ మెషీన్లతో మరో ముందడుగు వేసింది. వినియోగదారులకు నాణ్యమైన, మన్నికైన ఉత్పత్తులతో తెలంగాణ లోని హైదరాబాద్ లో అమ్మకాలను ప్రారంభించింది. దీపావళి సందర్భంగా సరికొత్త ప్రణాళికల రూపకల్పనకు వ్యాపారరంగంలో కీలకపాత్ర పోషించే డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు, రిటైలర్లతో రెండురోజుల సుదీర్ఘ సమావేశం ఏర్పాటు చేసింది. నెలరోజులలోపు అతి తక్కువ వ్యవధిలో దీపావళి నాటికి తమ మార్కెటింగ్ విస్తృత పరిచేందుకు రూట్ మ్యాప్ లను సిద్ధం చేస్తోంది. త్వరలో, వచ్చే ఏడాదిలో ఎయిర్ కండిషనర్ల మార్కెట్ రంగంలోకి అడుగిడనున్నట్లు కూడా ఎయిసెన్ కంపెనీ ప్రకటించింది. వినియోగదారులకు మరింత మెరుగైన సేవలందించాలనే ఉద్దేశ్యంతో అత్యాధునిక సాంకేతిక హంగులతో తమ ఉత్పత్తులను రూపొందిస్తోంది. పారిశ్రామికంగా నాణ్యతకు, మన్నికకు ప్రాధాన్యతనిస్తూ వినియోగదారుల విశ్వసనీయత చూరగొంటోంది. ఎయిర్ కూలర్లపై రెండు సంవత్సరాల వారెంటీ, ఎల్‌ఈడీ టీవీలపై మూడు సంవత్సరాల వారెంటీ సౌకర్యం ఉన్నది కేవలం ఎయిసెన్ కంపెనీలోనే. తమ మెరుగైన సేవలద్వారా ఎకనామిక్స్ టైమ్స్ నుంచి మోస్ట్ ప్రామిసింగ్ బ్రాండ్ 2018 అవార్డుకు ఎంపికైంది. కవలం వ్యాపార రంగానికే పరిమితం కాకుండా, ఎయిసెన్ కంపెనీ సామాజిక బాధ్యతగా కేరళ వరద బాధితుల సహాయార్థం తమ కంపెనీ, ఉద్యోగుల తరపున 11 లక్షల రూపాయలు విరాళంగా అందచేసింది. దీంతోపాటు ఇటీవల జరిగిన ఏషియన్ గేమ్స్ లో బంగారు



పతకాలు సాధించిన విజేతలందరికీ 65 ప్యానెల్ బహుమతులను కూడా ప్రకటించింది. వినియోగదారుల సేవకే తొలి ప్రాధాన్యతనిస్తూ వారికి మరింత చేరువయ్యేందుకు అత్యాధునిక సాంకేతిక హంగులతో మా ఉత్పత్తులను మార్కెట్లో విడుదల చేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని వి.వి.ఎ.పి.ఎల్ డైరెక్టర్ వినీత్ అగర్వాల్ తెలిపారు.

# వర్తక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహాన్నదానం

## గణనాధున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే వాసుపల్లి





విశాఖపట్నం: పూర్ణామార్కెట్ పందుంపుల్లల సందు వర్తక సంఘం ఆధ్వర్యంలో శ్రీగణపతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా బుధవారం మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ గణనాధున్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్న వర్తకులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వర్తకుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

భక్తితోపాటు సేవా కార్య క్రమాలు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు బొజ్జ అప్పారావు, అధ్యక్షుడు తెడ్లపు పుత్రయ్య, కార్యదర్శి వానపల్లి సోమ శంకరావు, ఉపాధ్య క్షుడు మూర్తి, కోశాధికారి రఘురాం, బుచ్చిరామిరెడ్డి, గుంపిన అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

## మంత్రి పరిటాల సునిత

పెద్దాపురం: ఆంధ్రప్రదేశ్ మహిళలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఎన్‌టిఆర్ దని, వారికి అన్నిరంగాలలో అవకాశం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదని రాష్ట్రమంత్రి పరిటాల సునిత అన్నారు. బుధవారం ఉదయం సామర్లకోటలో జరిగిన చంద్రన్న పసుపు-కుంకమ మరియు వడ్డీరాయితీ మండల సమైఖ్య లీడర్ల సమావేశంలో మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ మహిళల అభివృద్ధికి ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని, వాటిలో బ్యాంకు రుణాలు, శ్రీనిధి, వడ్డీ రాయితీ, అదేవిధంగా చంద్రన్న పసుపు-కుంకమ కార్యక్రమం ద్వారా 10 వేల అందిచేవిధంగా నిర్ణయించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని జిల్లాల్లో నిర్వహించబడునని అన్నారు. ఒకప్పుడు బయట ప్రపంచంలోకి రావడానికి భయపడే మహిళలు ఈనాడు మైకు పట్టుకొని అనర్గళంగా సమావేశాలల్లో ప్రసంగించడం మహిళ అభివృద్ధికి నిదర్శనమని దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశ పెట్టిన పథకాలు అని అన్నారు.

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి చినరాజప్ప మాట్లాడుతూ ముఖ్యమంత్రి మహిళలకు అందిస్తున్న అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రమణ్యస్త్రం మాట్లాడుతూ మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చెందేవిధంగా ఆస్తిహక్కులో సమాన హక్కు 30 శాతం ఉద్యోగాలలో రిజర్వేషన్ ప్రవేశ పెట్టిన పథకాలను అమలుచేసిన వ్యక్తి చంద్రబాబునాయుడు అని అన్నారు.

ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలలనుండి భారీ సంఖ్యలో మహిళలు హాజరైనారు. అనంతరం మంత్రి పరిటాల సునీతను మహిళలు సన్మానించారు.

# ఘనంగా వినాయక నిమజ్జనోత్సవాలు

అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరంలో బుధవారం గ్రామంలోని పురవీదులలో ఉన్న గణేష్ నవరాత్రులలో భాగంగా గణేష్ విగ్రహ నిమజ్జనం వేడుకలు అత్యంత ఉత్సాహ భరితమైనవిగా జరిగాయి.కొన్ని చోట్ల భారీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.గణేష్ విగ్రహ నిమజ్జనంలో భాగంగా యువకులు కేరింతలు,తీన్ మార్ డాన్సులతో ఉల్లాసముగా గ్రామ ప్రధాన కూడలి వెంట కొనసాగిస్తూ జైభోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ కొండ దిగువన ఉన్న పంపాసరోవరంలో గణేష్ నిమజ్జనం గావించారు.

## ఊపందుకున్న పారిశుధ్య పనులు

గొలుగొండ : మండలంలో పారిశుద్య పనులు ఊపందుకున్నాయి. వర్షాల నేపథ్యంలో రహదారుల చెత్త కుప్పలు, చెత్త తొలగింపు చర్యలు వేగవంతం చేశారు. కాలువల్లో పేరుకుపోయిన మురుగు నిల్వలతో ఈ మధ్య దోమల సంఖ్య విపరీతంగా పెరిగింది. దోమ కాటు ప్రభావంతో మలేరియా జ్వరాలు ఎక్కువ కావడంతో జనాల్లో ఆందోళన తీవ్రతరమైంది. పరస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ గ్రామాల్లో శుభ్రతపై దృష్టిసారించాలని యంత్రానికి ఆదేశాలు ఇచ్చారు. దీంతో పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో ఖాళీ ప్రదేశాల నివాస ప్రాంతాల్లో పరిశుభ్రత పనులు ముమ్మరం చేస్తున్నారు. కాలువల్లో మురుగు, చేతిబోర్లు కొళాయిల వద్ద నీటి నిల్వలను లేకుండా పూడిక తీస్తున్నారు. వీటితో పాటు బ్లీచింగ్ చల్లించి, ఊడ్చిన చెత్తను ఊరు మధ్యలో వేయరాదని స్థానికులకు అవగాహన కల్పిస్తున్నారు.

## పాఠశాలల ప్రహారీల నిర్మాణానికి నిధులు మంజూరు

నాతవరం : మండలంలోని 14 పాఠశాలల ప్రహారీ నిర్మాణానికి నిధులు మంజూరు అయినట్లు మండల ఎంఇఒ అమృతకుమార్ తెలిపారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 27 పంచాయతీల్లో 64 పాఠశాలలు ఉన్నాయన్నారు. నిధులు మంజూరైన వాటిలో మన్యపురట్ల, మాధవనగరం, చమ్మచింత, గునుపూడి, రాజుపేట అగ్రహారం, చినగొలుగొండపేట, చెర్లోపాలెం, ఉప్పరగూడెం, వైబి.అగ్రహారం, ఎంబి.పట్నం, సరుగుడు, జిల్లెడపూడి, ఎస్‌బి.పట్న, చిక్కుడుపాలెం తదితర పాఠశాలలు ఉన్నాయని, వీటితో పాటు మర్రిపాలెం కస్తూర్బా పాఠశాల ప్రహారీ నిర్మాణానికి రూ.12లక్షలు మంజూరయ్యాయన్నారు.

## ఆదరణ-2కు గడువు పెంపు

నర్సీపట్నం: బిసి వెనుకబడిన తరగతుల వారి సంక్షేమం కోసం ఆదరణా2 పథకం నమోదుకు ప్రభుత్వ మరో అవకాశం కల్పించినట్లు నర్సీపట్నం ఎంపిడిఒ జయమాధవి తెలిపారు. తద్వారా ప్రభుత్వం అందజేస్తున్న బిసి కులవృత్తుల పరికరాలను పొందవచ్చునన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కోసం ఈ పథకం మూడు రోజుల గడువు పొడిగించిందన్నారు. ఈ దరఖాస్తు విధానం, ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా జరుగుతుందన్నారు. కావున దరఖాస్తుదారులు www.adharana.ap.gov.in లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

# పేదల ఆరోగ్యానికి.. అధిక ప్రాధాన్యం

## పేద ప్రజలకు ఎమ్మెల్యే వాసుపల్లి భరోసా



విశాఖపట్నం: పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ స్పష్టంచేశారు. పేద కుటుంబాల్లో ఎవరైనా అనారోగ్యం బారినపడితే అందోళన చెందవద్దని ప్రజాదర్బార్, డయల్ యువర్ ఎమ్మెల్యే, గ్రామదర్శినిలో ఈ విషయం తెలియజేయాలని, అత్యవసరమైతే వెంటనే ఫోన్ చేయాలని కోరారు. అన్ని తామే చూసుకుంటామని ముఖ్యమంత్రి సహాయనిధి, ఎన్టీఆర్ ఆరోగ్య భరోసా ద్వారా వైద్యానికి బరోసా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 44వ వార్డులో రూ. 2 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను నిరుపేదలకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే అసుపత్రి బిల్లులను భద్రపరచాలని సూచించారు. ఆసుపత్రిలోని ఏసి రూంలకు సాయం అందించదన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. కొన్ని ఆసుపత్రులల్లో అధికంగా బిల్లులు వేస్తున్నారని ఇది సరికాదన్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు ఇరోతి చినకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుబజార్ పరిసరాలు పరిశుభ్రంగా వుంచాలి



పెదవాల్తేరు: దోమల నివారణకు ప్రజలంతా సహకరించాలిన జీవీఎంసీ జోన్-2 సహాయ వైద్యాధికారి (ఎఎంఒహెచ్) లక్ష్మీ తులసీ కోరారు. స్థానిక రైతుబజార్‌లో బుధవారం జరిగిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పనికిరాని సామాగ్రిని తొలగించాలన్నారు. నీటిపాత్రలను వారంలో ఒకరోజు విధిగి ఆరబెట్టుకోవాలన్నారు. అనంతరం ఆమె స్వచ్ఛభారత్ సర్టిఫికెట్‌ని బజార్ సిబ్బందికి అందచేశారు. ఈ కార్యక్రమంలో రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్ నల మహారాజు, సబ్‌స్టాఫ్ నరేష్, ఎం. ప్రసాద్, ఆడారి రఘు, మలేరియా ఆఫీసర్ వసంతకుమార్, 16వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ బంగార్రాజు, రైతులు, వ్యాపారులు పాల్గొన్నారు.



*15వ వార్డులో పేదల ఇంటికి వెళ్ళి ముఖ్యమంత్రి సహాయనిధి రూ. 4.45 లక్షల చెక్కులను ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అందచేశారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరెడ్డి, లక్ష్మీ శివప్రసాద్, గంట్యాడ శంకరరావు, వెంకటేశ్వరరావు, కోటీశ్వరరావు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.*

# అధికారులు అలసత్వం వహిస్తే సహించేదిలేదు

## జెసి ఎ. మల్లిఖార్జున

రావులపాలెం : ప్రజా సమస్యలను గ్రామ దర్శిని కార్యక్రమంలో పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎమ్‌పిడివో బి.రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జెసి ఎ. మల్లిఖార్జున, ఆర్డీఓ బి.వి. రమణలు హాజరయ్యారు. ఈ సందర్భముగా మీ చెంతకే జిల్లా యంత్రాంగం అనే మండల వాణి కార్యక్రమాన్ని ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిందని డివిజన్ స్థాయిలో ఇది రెండో సమావేశంగా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలనుండి పలు సమస్యలపై 42 దరఖాస్తులు వచ్చాయని, ఈ దరఖాస్తులను సంబందిత శాఖలకు పంపించి పరిష్కరిస్తామన్నారు. అలాగే ప్రజలు ప్రతి ఒక్కరు ప్రజా సాధికార సర్వేలో తప్పనిసరిగా తమ వివరాలు నమోదు చేయించుకోవాలని, లబ్దిదారులకు సాధికార సర్వేతోనే ఎంపిక ప్రక్రియ ప్రారంభమవుతుందని ఈ సర్వేను స్థానిక విఆర్‌ఓలు, సెక్రటరీలు నిర్వహిస్తున్నారని అలా చేసుకున్న లబ్దిదారులకు ఏమి కావాలన్నా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ప్రతి గ్రామంలో వారానికి ఒకరోజు గ్రామ స్థాయి అధికారులు గ్రామ దర్శిని కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రత్యేకాధికారులు పాలన కొనసాగుతున్న నేపద్యంలో నియమించబడిన అధికారులు గ్రామాన్ని పూర్తి స్థాయిలో సందర్శించి, పారిశుద్యం, రోడ్లు నిర్వహణ, విద్యుత్ సౌకర్యం ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మండల స్థాయి అన్ని శాఖల అధికారులను పిలిపించి ఆయా శాఖల్లో పురోభివృద్ధి ఎంతవరకు సాధించారు. ఇంకా మిగిలి ఉన్న సమస్యలేమిటి అనే అంశాలు అడిగి తెలుసుకున్నారు. వచ్చిన అర్జీల్లో కేతరాజుపల్లి గ్రామంలో డ్రైనేజి చిద్రమైన కారణంగా డ్రైనేజి నిర్మాణానికి అంచనాలు తయారుచేయాలని, పొడగట్లపల్లి నవజీవన్ నగర్‌లో అంగన్‌వాడి బిల్డింగు అసంపూర్తిగా నిలిచిపోవడంపై అందిన ఫిర్యాదు మేరకు త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. కొమరాజులంకలో త్రాగునీటి అవసరానికి ట్యాంకులు నిర్మించి, పైపులైను అస్తవ్యస్తంగా ఉండడంతో త్రాగునీటి సమస్య ఏర్పడిందని సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఈతకోట ఉన్నతపాఠశాల ఆట స్థలం కొద్దిపాటి వర్షానికే చెరువులను తలపిస్తున్నాయని వచ్చిన ఫిర్యాదు మేరకు ఆటస్థలాన్ని ఎత్తు పెంచి ఆడుకునేందుకు అనువుగా తయారుచేయాలని ఆదేశించారు. సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో సౌకర్యాలను అడిగి తెలుసుకుని వారికి అవసరమైన 100 మీటర్ల డ్రైను అంచనాలు తయారుచేయాలన్నారు. అలాగే ఆరోగ్య సిబ్బంది ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా విషజ్వరాలు, డెంగ్యూ భారిన పడకుండా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ఎవరైనా అనారోగ్యానికి గురైతే తక్షణం వైద్య సదుపాయం అందించాలని ఆదేశించారు.

అలాగే విద్యుత్ శాఖ అధికారులు ప్రజలకు అవసరమయ్యే విధంగా విద్యుత్ స్థంభాలను నెలకొల్పి ప్రజలకు విద్యుత్ ఆటంకం కలగకుండా విధులు నిర్వహించాలన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు వాటిని వెంటనే తొలగించాలని ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సిబ్బందిని ఆదేశించారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో మంజూరయ్యే రోడ్లు, భవనాలు వంటి పలు పనులు నాణ్యత లోపిస్తుందన్న ఫిర్యాదు మేరకు మరోసారి ఇటువంటి ఫిర్యాదు తమ దృష్టికి రాకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించి పనులు చేయాలని ఆదేశించారు. రెవిన్యూ యంత్రాంగం భూ సర్వేను వేగవంతం చేయాలని తహాశీల్దారును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిఎమ్ఎస్ చైర్మన్ కె.వి. సత్యనారాయణరెడ్డి, మండల ప్రత్యేకాధికారి ఎమ్ శేషగిరిరావు, డిఎల్‌పిఓ కె. జ్యోతిర్మయి, తహాశీల్దారు జి. వెంకటేశ్వరరాజు, హౌసింగ్ డిఇ ఎమ్. వెంకటేశ్వరరావు, ఎమ్ఈఓ బి. సాయిరామం, నియోజక వర్గ స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసరు, అన్ని డిపార్టుమెంట్ల అధికారులు, రెవిన్యూ సిబ్బంది, పంచాయితీరాజ్ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# చెరకు మద్దతు ధర రూ.4000లు చెల్లించాలి

## – బకాయిపడ్డ కార్మిక, కర్షకుల పేమెంట్లు చెల్లించాలి...

## – ఏ.పి.చెరకు రైతు సంఘం కన్వీనర్ వేచలపు వెంకటరమణ



చోడవరం : ఈ యేడాది చెరకు కనీస మద్దతు ధర రూ.4000లు చెల్లించాల్సిందిగా ఏ.పి.చెరకు రైతు సంఘం కన్వీనర్ వేచలపు వెంకటరమణ (కాసుబాబు) డిమాండ్ చేసారు. ఈ నెల 28న జరుగనున్న గోవాడ షుగర్స్ మహాజన సభ సందర్భంగా బుధవారం స్దానిక విలేఖరులతో సి.పి.ఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు, చెరకు రైతు సంఘం కన్వీనర్‌లు అత్యవసరంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వేచలపు వెంకటరమణ(కాసుబాబు) మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, ఇన్‌ఛార్జి ఛైర్‌పర్సన్ అధ్యక్షతన ఏర్పాటయ్యే మహాజనసభకు ముందుగా అధికారులు చెరకు రైతాంగం సమస్యలు క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వామినాధన్ కమీషన్ సిఫార్సులను పరిగణనలో తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 60 శాతానికి పైబడి ప్రజలు వ్యవసాయమే ప్రధానంగా జీవిస్తున్నారని తెలియజేసారు. రైతే రాజు, రైతే రాజ్యానికి వెన్నుముక అని చెప్పే పాలకులు, అధికారులు రైతాంగం సమస్యలు పూర్తిగా అధ్యయనం చేయాలన్నారు.

కనీస మద్దతు ధరను నిర్ణయించేటప్పుడు పంట పండించడానికి రైతు చేసే ఖర్చు, శ్రమ విలువ, భూమికి చెల్లించే కౌలు లేదా కొనుగోలుకు అయ్యే పెట్టుబడిపై వడ్డీ, ఈ మూడింటిని కలిపి లెక్కించాలని, అలా లెక్కిస్తే వచ్చే మొత్తానికి అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధర ప్రకటించాలని ప్రొఫెసర్ స్వామినాధన్ కమీషన్ సిఫార్సు చేసిందన్నారు. వ్యవసాయ ధర నిర్ణాయక కమీషన్ 2018-19 సీజన్‌కు 10 శాతం రికవరీ వచ్చే టన్ను చెరకు ఉత్పత్తి ఖర్చు రూ.2,440 అని, నరుకుడు రవాణాలు కలిపి కూడా అదే ఖర్చు అవుతుందని తేల్చింది. స్వామినాధన్ కమీషన్ సిఫార్సు ప్రకారం దానికి 50 శాతం కలిపితే ఎఫ్.ఆర్.పి. టన్నుకు రూ.3,660 ప్రకటించాలి, కానీ అధికార బిజెపి ప్రభుత్వం రూ.2,750లు ప్రకటించిందని తెలియజేసారు. రైతాంగాన్ని దగా చేస్తున్న అధికార ప్రభుత్వాల మోసానికి ఇంతకంటే తార్కాణం ఏం ఉంటుందని ప్రశ్నించారు. కనీస మద్దతు ధరను చట్టం చేయాల్సిందిగా డిమాండ్ చేసారు. పరిశ్రమకు, వాణిజ్యానికి అనుకూలంగా ఉన్న టెర్మ్స్ ఆఫ్ ట్రేడ్ కారణంగా రైతు కుదేలవుతున్నాడన్నారు. జనాభాలో ఒక్కశాతం కూడా లేని బడా కార్పోరేట్లకు లక్షల కోట్లు పన్ను రాయితీలు, రుణ మాఫీలు చేయడానికి సిద్ధంగా ఉన్న ప్రభుత్వాలు 60 శాతం పైగా వ్యవసాయాధరమైన ప్రజలను, రైతాంగాన్ని ఆదుకోపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు.

చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లో సుమారు లక్ష కుటుంబాల పైగా చోడవరం సహకార చెరకు కర్మాగారం ద్వారా జీవనోపాధి పొందుతున్నారు. 2013కు ముందు సుమారు రూ. 40 కోట్లు లాభాల్లో ఉండే సహకార చక్కెర కార్మాగారం పాలక వర్గం ఏర్పడ్డాక, 2014లో హూదుహూదు తుఫాను తరువాత జరిగిన అవకతవకల కారణంగా పూర్తిగా కుదేలయ్యిందన్నారు. జిల్లా కలెక్టర్, ఇన్‌ఛార్జి ఛైర్‌పర్సన్ ఫ్యాక్టరీలో యాజమాన్యం, పాలకవర్గం అవకతవకలపై విచారణ జరిపి, సభ్య రైతుల సొమ్మును నిందితుల నుండి రికవరీ చేసి, ఫ్యాక్టరీలో పూర్వస్దితి తీసుకురావాలన్నారు. రైతాంగానికి మద్దతు ధర రూ.4,000లు ప్రకటించాల్సిందిగా కోరుతున్నారు.

## టిఎన్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో

# యువనేస్తంపై అవగాహన

విజయనగరం : పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద బుధవారం తెలుగునాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ (టిఎన్‌ఎస్‌ఎఫ్) ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి యువనేస్తం కార్యక్రమంపై అవగాహన కల్పించడంతో పాటు ఉచితంగా దరఖాస్తుల నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు మీసాల గీత, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నరసింగరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు డా.వి.ఎస్. ప్రసాద్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీసాల గీత మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లు సుదీర్ఘంగా ఆలోచించి భవిష్యత్తు తరాలకు ఆసరాగా ఉండేలా ప్రారంభిస్తున్న అద్భుతమైన పథకం యువనేస్తం అనీ, యువతకు భారం కాకుండా టిఎన్‌ఎస్‌ఎఫ్ ఉచిత నమోదు కార్యక్రమం ఏర్పాటు చేయడాన్ని ప్రశంసించారు. జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు మాట్లాడుతూ 22-35 సంవత్సరాల మధ్య ఉన్న అర్హత కలిగిన యువతీయువకులు అంతా నమోదు చేసుకొని, పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నరసింగరావు మాట్లాడుతూ ఈ నమోదు కార్యక్రమం గురువారం ఉదయం 9నుండి గురజాడ జిల్లా గ్రంధాలయంలో టిఎన్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షులు డా.వి.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ అనేక మంత్రివర్గ ఉపసంఘం సమావేశాలు నిర్వహించి యువతకు భరోసాగా భృతితో పాటు ఇష్టమైన మూడు రంగాల్లో శిక్షణ కల్పించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. వేమలి చైతన్య బాబు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నాటి నుండి విద్యార్థి, యువత కోసం అనేక నిధులు కేటాయిస్తూ విద్యార్థుల శ్రేయస్సుకై కృషి చేస్తున్న తెలుగుదేశం ప్రభుత్వానికి ఎప్పటికీ అండగా ఉంటామని తెలియజేసారు.

అధార్ నెంబరుకి ప్రస్తుత ఫోన్ నెంబర్ జోడించుకోవడంతో పాటు, రేషన్ డీలర్ దగ్గర ఇకెవైసి తప్పకుండా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కనకల మురళీ మోహన్, తోలాపి మోహన్‌రావు, టిఎన్‌ఎస్‌ఎఫ్ ప్రధాన కార్యదర్శి గోగుల ప్రణయ్, పట్టణ టిఎన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షులు భరత్, జిల్లా ఉపాధ్యక్షులు భాను ప్రకాష్, కిషోర్ కుమార్, టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు బాలకృష్ణ, దేవుడు బాబు, హరికృష్ణ, గణేష్, యువత నాయకులు సురేంద్ర, మహేష్, పైడిరాజు, శ్రీను, కుటుంబ రావు తదితరులు పాల్గొన్నారు.

### మొదటి పేజీ తరువాయి

# 'జగని'జానికి.... అడుగడుగునా నీరాజనం

ఉద్యోగులు తమ కుటుంబాలతో కలిసి ఐదు లక్షల మంది రాజన్నబిడ్డ వెంట ఉంటామని స్పష్టం చేశారు. అభిమాన నాయకుడితో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడగా... వారందరితో జననేత ఆత్మీయంగా చిరునవ్వులు చిందిస్తూ సెల్ఫీలకు సహకరించారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రజాసంకల్పయాత్ర చేపట్టిన వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ప్రముఖ సినీ దర్శకుడు ఎస్వీ కృష్ణా రెడ్డి, నిర్మాత అచ్చిరెడ్డి జగన్‌ను కలుసుకున్నారు. వైఎస్. జగన్ ప్రజా సంకల్పయాత్రకు వీరిద్దరూ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా జగన్ వీరితో కొద్దిసేపు ముచ్చటించారు.

# ఈనెల 30, అక్టోబర్ 1న జగన్ సంకల్పయాత్ర

ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా వైయస్సార్ పార్టీ జాతీయ అధ్యక్షులు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి విజయనగరం నియోజక వర్గంలో ఈనెల 30వ తేదీ అక్టోబర్ 1వ తేదీల్లో పర్యటిస్తారని పార్టీ నగర పాలక అధ్యక్షులు ఆశపువేణు, పార్టీ నాయకులు పంచాయితీరాజ్ చాంబర్ అధ్యక్షులు మామిడి అప్పలనాయుడు సీనియర్ కౌన్సిలర్ ఎస్.వి.వి.రాజేష్ పార్టీ బి.సి. సెల్ ప్రధాన కార్యదర్శి బొద్దాన అప్పారావు తెలిపారు. బుధవారం ఇక్కడ జరిగిన విలేఖరుల సమావే:ంలో మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటలకు కోరుకొండ సైనిక స్కూల్ వద్ద పాదయాత్ర ప్రవేశిస్తుందని అన్నారు. అక్కడ నుండి వై. జంక్షన్ చేరుకుంటుందని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీన వై.జంక్షన్ నుంచి వి.టి.అగ్రహారం, జిల్లా కోర్టు, ఇందిరానగర్, ఎత్తుబ్రిడ్జి, రైల్వేస్టేషన్ మీదుగా సాగి అక్కడ ఫంక్షన్ మాల్‌లో విడిదా చేస్తారు. తదుపరిఎన్.సి.ఎస్.రోడ్, కన్యకాపరమేశ్వరి కోవెల, గంటస్తంభం, మూడులాంతర్లు చేరుకుని సాయంత్రం 4 గంటలకు బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు సత్తరపు శంకరరావు, బాలబ్రహ్మారెడ్డి, తోనంగి జగన్నాధరెడ్డి, కనకల కృష్ణ, రెడ్డి గురుమూర్తి కె.శ్రీనివాసరావు, పిళ్ళా వేణు, నామాల సర్వేశ్వరరావు, పొట్నూరు శ్రీను, మజ్జి త్రినాధ్, పూసర్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

**బహిరంగ సభకు ఏర్పాట్లు:**

స్థానిక మూడులాంతర్లు జంక్షన్ వద్ద వైయస్సార్ పార్టీ జాతీయ అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగం వేదిక ఏర్పాట్లును బుధవారం ఉదయం పార్టీ రాష్ట్రనాయకులు బొత్స సత్యనారాయణ, పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్, ఎమ్మెల్సీ కోలగట్ల వీరబధ్రస్వామి, మాజీ మంత్రివర్యులు పి.సాంబశివరాజు, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ టి.రఘురాం పరిశీలించారు. భారీ ఏర్పాట్లను వీరబధ్రస్వామి చేసేందుకు సన్నాహాలు మొదలైయ్యాయి. స్వామి పర్యవేక్షణలో జిల్లాస్థాయి నేతలు ఏర్పాట్లపై దృష్టిసారించారు. జనసమీకరణ, ప్రేక్షకుల సౌకర్యం , వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై చర్చలు జరిపారు.







వైయస్ఆర్ అధినేత ఆంధ్ర రాష్ట్ర ప్రతిపక్ష నాయకులు శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు చేస్తున్న ప్రజా సంకల్ప యాత్ర 3000 కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా సంకల్ప యాత్రకు మద్దతుగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం లో కంచరపాలెం మెట్టు నుండి ఊ జంక్షన్ వరకు పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేస్తున్న విశాఖ నగర్ అధ్యక్షులు డా:విజయప్రసాద్ మళ్ళ మాజీ ఎమ్మెల్యే విశాఖ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త.

# డాక్టర్ పి.వి. ఆర్ దంపతలు కనకమహాలక్ష్మికి ప్రత్యేక పూజలు



పూర్ణమార్కెట్ : ప్రజాసంకల్పయాత్ర లో భాగంగా బురుజు పేట ఏరియా లో కొలువైవున్న ఉత్తరాంధ్ర ఇలావేల్పు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి వైఎస్ఆర్ సీ పీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి ,డాక్టర్ కళావతి దంపతులు సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ముందుగా అమ్మవారి అర్చకులు డాక్టర్ రమణమూర్తి దంపతులకు కుంకుమార్చన లు నిర్వహించారు. అనంతరం వేదపండితులు డాక్టర్ రమణమూర్తి కళావతి దంపతులకు ఆశీర్వచనం చేశారు.

అమ్మవారి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ , డాక్టర్ కుటుంబ సభ్యులు పాల్గున్నారు



# వై.యస్.ఆర్.సి.పీ నవరత్నాలు తోనే బలహీనవర్గాల అభివృద్ధి

- దక్షిణంలో రెండో రోజు డాక్టరన్న' సంఘీభావ పాద యాత్ర
- డాక్టర్ గా మీ ఉచిత వైద్య సేవలు మర్చిపోలెం
- అడుగడుగునా మహిళల పులవర్షం, హారతులు,కెకెకటింగ్ లు
- మీకు మరింత సేవచేసే అవకాశం కల్పించండి
- జగనన్నాకు తోడుగా రెండో రోజు పాద యాత్రలో డాక్టర్ పీవీ రమణమూర్తి





వన్ టౌన్ : అలుపెరుగని బాటసారి , జననేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్పయాత్ర 3000 కిలోమీటర్ల పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘీభావంగా విశాఖ దక్షిణ నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి ఆధ్వర్యంలో దక్షిణ నియోజకవర్గంలో పాదయాత్ర రెండో రోజు నిర్వహించారు. స్థానిక 25వ వార్డు ఎ.వి.ఎన్ కాలేజ్ వద్దనుండీ యాత్ర ప్రారంభించారు.వార్డ్ లోని అన్ని వీధులలో పర్యటించి ప్రజాసమస్యలను తెలుసుకుంటున్నారు. ప్రతి వీధిలో మహిళలు పూలవర్షం కురిపించారు. ఇంటిఇంటికి హారతులు పట్టీ విజయిభావ అంటూ దీవించారు. ఈ సందర్భంగా డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో ప్రజా సమస్యలు చూస్తున్నా.. వింటున్నా మనసుకి భాద కలుగుతొందన్నారు.మురికివాడలు అధికంగా వున్న ఈ ప్రాంతంలో కనీస సౌకర్యాలు కల్పించాలేకపోవడం అధికారపార్టీ అసమర్ధతకు నిదర్శనమన్నారు.ముఖ్యంగా ఘోషాల ఆసుపత్రిలో మహిళలకు భద్రత లేకుండా పోయింది అన్నరూ.ఒకే మంచంపై ఇద్దరు,ముగ్గురు మహిళలు ప్రసవవేదనతో బాధపడుతున్నారు అన్నారు. దక్షిణ నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే జగన్ ముఖ్యమంత్రి కావాలన్నారు. అందుకు మీరంతా మనస్ఫూర్తిగా దీవించాలన్నారు.పాద యాత్ర చివరిగా డి ఆర్ ఏం ఆఫీస్ వద్ద ముగించడమైనది. ఈ పాదయాత్రలో వార్డ్ అధ్యక్షులు 23 అలమండ విజయకుమార్ , 24 పీ రామకృష్ణ ( నాని), 25 సురడా తాతారావు , 26 అలుపన కనక రెడ్డి , 29 తోట పద్మావతి, 30 నాయకులు , అధికసంఖ్యలో యువత, మహిళలు , రాష్ట్ర అధికార ప్రతినిధి జాన్ వెస్లీ, నగర యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ, ఎస్ బేగం తదితరులు పాల్గున్నారు

# ఉత్తర వైకాపా నాయకులు పాదయాత్ర



విశాఖపట్నం : వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రజాసంకల్పయాత్ర పాదయాత్ర 3000 కి.మి మైలురాయిని పూర్తిచేస్తున్న సందర్బంగా జగనన్నకి తోడుగా ఉత్తర నియోజకవర్గ లో ఆ పార్టీ సమన్వయకర్త కె.కె.రాజు మూడు రోజుల పాటు అనగా 25, 26, 27 తేదీల లో పాదయాత్ర చేయతలపెట్టారు. రెండవ రోజు అనగా బుధవారం ఉదయం 9 గంటలకు జాషువా నగర్ నుంచి ప్రారంబమై వివేకానంద నగర్, రెడ్డికాంచరపాలెం, నలందనగర్, గజపతినగర్, 104 ఏరియా, మర్రిపాలెం,కరసా , మాధవధార, మురళినగర్ , ఊర్వశి జుంక్షన్ నుండి 35 వ వార్డు లో గల కంచరపాలెం వరుకు పాదయాత్ర చేసారు ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు ఎల్లాజిరావు, జి.వి.రమణి, సారిపల్లి గోవింద్, ముత్యం సూర్యారావు, షేక్ జబెల్, కె.వి. బాబా, దుప్పలపూడి శ్రీనివాస్, పైడి రమణ, కట్టుమూరి సతీష్,సనపల చంద్ర మౌళి, కె. పి.రత్నాకర్, బొడ్డు ఎర్రినాయుడు,గుజ్జు వెంకట రెడ్డి, చల్లా ఈశ్వరరావు మరియు వై కా పా నాయకులు ఆళ్ళ శివగణేష్, పి.బాబ్జి, సేనాపతి అప్పారావు, ఆర్. వెంకటరమణ, బర్కత్ ఆలీ, రాధ, వైస్సార్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు






# హామీలపై తప్పించుకునేవాణ్ని కాదు

## రాజకీయాల్లో జవాబుదారీతనం తీసుకురావడమే లక్ష్యం

## ప్రతికూల పరిస్థితుల్లో జనసేనను స్థాపించాను

## ప్రజలకు సేవ చేయాలనే బలమైన సంకల్పం ఉంది

## పశ్చిమగోదావరి జిల్లా పర్యటనలో పవన్



ఏలూరు: కొందరు రాజకీయ నాయకుల మాదిరిగా నోటికి వచ్చింది చెప్పేసి తర్వాత తప్పించుకునేవాణ్ని కాదని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఇచ్చిన హామీని నెరవేర్చని పక్షంలో ప్రజలకు వివరణ ఇవ్వాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంటుందన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పర్యటనలో ఉన్న పవన్.. ఈ రోజు ఏలూరులో వివిధ వర్గాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయాల్లో జవాబుదారీతనం తీసుకురావడమే తన లక్ష్యమని చెప్పారు. ఉన్న సంపదంతా కొద్దిమంది చేతుల్లోకి వెళ్లిపోతోందని, ఆ సంపదను అందరికీ పంచడమే తమ పార్టీ ఉద్దేశమని స్పష్టంచేశారు. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే మీసేవా కేంద్రాల నిర్వాహకులకు రూ.5లక్షల ఉచిత బీమా, ఉచిత ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. సహకార సంఘ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

ప్రస్తుత రాజకీయాలు అవకాశవాదంతో నిండిపోయాయన్నారు. రాజకీయ పార్టీ నడపాలంటే వేల కోట్లు అవసరమని... అయితే, తన వద్ద వేల కోట్ల ధనం లేకపోయినా కోట్లాది మంది ప్రజలకు సేవ చేయాలనే బలమైన సంకల్పం ఉందన్నారు. ఏలూరు ఆశ్రమ ఆసుపత్రి వైద్యులతో సమావేశమైన పవన్.. వారు ఇచ్చిన సూచనలు, సలహాలు స్వీకరించారు. జనసేన పార్టీ వైద్య విధానాల్లో మధ్యతరగతికి చోటు కల్పించాలని వైద్యులు కోరగా.. అందుకు స్పందించిన పవన్.. సాటి మనిషి బాధ చూడలేకే తాను రాజకీయాల్లోకి వచ్చాననీ, ఎవరో బలవంతపెడితే రాజకీయాల్లోకి రాలేదని వివరించారు. 25 ఏళ్లు కష్టపడి పనిచేస్తే తప్ప బలమైన ప్రజావిధానాలను తీసుకురాలేమని, అందుకే రాజకీయాల్లో చాలా ఓపిక అవసరమన్నారు. జనరిక్ మందులపై ప్రజల్లో అవగాహన కల్పించి, మ్యానిఫ్యాక్చర్ యూనిట్లు స్థానికంగానే ఏర్పాటు చేసేలా తమ పార్టీ కృషిచేస్తుందని చెప్పారు.

ప్రతి 30 కిలోమీటర్లకు ఒక ఏరియా ఆసుపత్రి ఉండేలా చర్యలు తీసుకుంటామని పవన్ తెలిపారు.

# అయోధ్య కేసులో సుప్రీంకోర్టు తీర్పు నేడు



న్యూఢిల్లీ : అయోధ్య రామ జన్మభూమి వివాదంపై విచారణను రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించాలా? వద్దా? అనే అంశంపై సుప్రీంకోర్టు గురువారం తీర్పు ప్రకటించే అవకాశం ఉంది.

మసీదు ఇస్లాంలో అంతర్భాగం కాదని గతంలో ఇస్మాయిల్ ఫారూఖీ కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును విస్తృత రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించడంపై నిర్ణయాన్ని కూడా సుప్రీంకోర్టు గురువారం ప్రకటించవచ్చు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ తీర్పు గురువారం మధ్యాహ్నం 2 గంటలకు వెలువడే అవకాశం ఉంది.

ఈ కేసులో తీర్పును 2019 లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రకటించవద్దని, విస్తృత రాజ్యాంగ ధర్మాసనానికి బదిలీ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరుపుతుంది.

# 'ఆధార్' తీర్పుపై చిదంబరం ఏమన్నారంటే...



న్యూఢిల్లీ: వ్యక్తుల గోప్యతకు భగం కలిగించే చోట్ల అనవసరపు అనుసంధానాలపై ఆంక్షలు విధిస్తూ ఆధార్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్టు మాజీ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి చిదంబరం అన్నారు. సుప్రీం తీర్పు న్యాయశాఖకు ఒక 'సుతిమెత్తని పాఠం' అవుతుందని అన్నారు. టెక్నాలజీకి ఎవరూ నిర్వచనం చెప్పలేరని, నిజానికి ఆధార్ టెక్నాలజీ డిజైన్ కోసం యూపీఏ ప్రభుత్వమే స్వయంగా నందన్ నీలేకని, ఆయన బృందాన్ని నియమించిందని ఆయన చెప్పారు.

'ఆధార్ ఆలోచన యూపీఏదే. దాదాపు కోర్టు తీర్పు అంతా మా ఆలోచనకు అనుగుణంగానే ఉంది. ఆధార్ విషయంలో సబ్సిడీలు, సేవలు, ప్రయోజనాలు పేద ప్రజలకు నేరుగా అందించే ఉద్దేశం మాకుండేది. కోర్టు తీర్పు యూపీఏ విధానానికి అనుగుణంగా ఉండటం ముదావహం. ఆధార్‌ను వ్యక్తిగత జీవితాల్లోని ప్రతికోణం నుంచి తొంగిచూసే ఓ దెయ్యంలా మార్చే ప్రయత్నం ఎన్‌డీఏ చేసింది. అత్యున్నత న్యాయస్థానం ఆ ఆలోచనను నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. న్యాయశాఖకు ఇదో గుణపాఠం' అని చిదంబరం పేర్కొన్నారు.

# గృహోపకరణాలపై దిగుమతి సుంకం పెంపు

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం బుధవారం దిగుమతుల సుంకాన్ని పెంచింది. అంతగా ముఖ్యం కానటువంటి వస్తువుల దిగుమతులకు కళ్ళెం వేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. కరెంట్ ఖాతా లోటును తగ్గించేందుకు ఈ చర్య దోహదపడుతుందని పేర్కొంది. 19 వస్తువులపై దిగుమతి సుంకాన్ని పెంచినట్లు, ఈ నిర్ణయం బుధవారం అర్ధరాత్రి నుంచి అమలవుతుందని తెలిపింది. దీంతో ప్రజలు విమాన ప్రయాణాలు, రిఫ్రిజిరేటర్లు, టీవీలు, ఏసీలు, స్పీకర్లు, వాషింగ్ మిషన్లు వంటివాటి కోసం మరి కాస్త అదనంగా ఖర్చు పెట్టవలసి ఉంటుంది. 10 కేజీల కన్నా తక్కువ బరువుగల ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మిషన్లపై 20 శాతం సుంకం చెల్లించవలసి ఉంటుంది. ఇప్పటి వరకు ఈ సుంకం 10 శాతం ఉండేది. అదేవిధంగా స్పీకర్లు, రేడియల్ కార్ టైర్లు, ట్రంక్స్, సూట్‌కేసులు, ట్రావెల్ బ్యాగులు, గృహోపకరణాలు, షవర్ బాత్, సింక్, ప్లాస్టిక్‌తో తయారైన టేబుల్‌వేర్, కిచెన్‌వేర్‌లపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీపై దాదాపు 50 శాతం వరకు ఈ సుంకం పెరిగింది.

# పోలీసుల వేతనాలు పెరిగాయి : డీజీపీ



శ్రీనగర్ : జమ్మూ-కశ్మీరు ప్రత్యేక పోలీసు అధికారుల గౌరవ వేతనాలను భారత ప్రభుత్వం పెంచింది. ఆ రాష్ట్ర డీజీపీ దిల్‌బాగ్ సింగ్ విలేకర్లతో మాట్లాడుతూ స్పెషల్ పోలీస్ ఆఫీసర్ల సేవలను, కృషిని భారత ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడటంలో, ఉగ్రవాద నిర్మూలనలో వీరు చేస్తున్న కృషిని దృష్టిలో ఉంచుకుని, వీరి వేతనాలను పెంచాలన్న ప్రతిపాదనను ఆమోదించిందని చెప్పారు.

ఈ ప్రతిపాదనను అతి తక్కువ సమయంలో ఆమోదించిందన్నారు. ఇది ప్రత్యేక పోలీస్ అధికారులకు చాలా ప్రోత్సాహకర నిర్ణయమని పేర్కొన్నారు. జమ్మూ-కశ్మీరు ప్రస్తుతం రాష్ట్రపతి పాలనలో ఉన్న సంగతి తెలిసిందే.

## అమ్మాయిలు, అబ్బాయిలు.. ఇక జీన్స్ నిషేధం!

అమృత్‌సర్: చాలా కళాశాలల్లో జీన్సులు, టీషర్టులు వేసుకోవడంపై నిషేధం విధిస్తున్నట్లు వచ్చిన వార్తలు చూస్తూనే ఉన్నాం. ఇక్కడ అమ్మాయిలతో పాటు అబ్బాయిలు, ఉపాధ్యాయులు కూడా జీన్స్ ధరించరాదంటూ పంజాబ్‌లోని ప్రభుత్వ మెడికల్ కళాశాల కొత్త నిబంధనను తీసుకొచ్చింది. ఈ నిబంధన అక్టోబరు 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నట్లు నోటీసులు పంపించింది. ఎవరైనా నిబంధనను ఉల్లంఘించి జీన్స్, టీషర్టులు ధరిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని నోటీసుల్లో హెచ్చరించింది. తరగతుల వరకు మాత్రమే ఈ నిషేధం వర్తిస్తుందని, హాస్టల్స్‌లో ఎలాగైనా ఉండొచ్చని తెలిపింది.

# గవర్నర్‌తో సీఎం కేసీఆర్ భేటీ



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఆపద్ధర్మ ముఖ్యమంత్రి కేసీఆర్ గవర్నర్ నరసింహన్‌ను కలిశారు. ఈరోజు మధ్యాహ్నం రాజ్‌భవన్‌కు వెళ్లిన సీఎం.. గవర్నర్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

పలు అంశాలు ఇరువురి భేటీలో ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం.

మండలి సమావేశాల నిర్వహణ, ఎన్నికల ఏర్పాట్లు తదితర అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. రాజకీయపరమైన అంశాలు కూడా ఇరువురి భేటీలో ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

# ఖచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించాలి

- డోర్ టు డోర్ క్యాంపైన్ నిర్వహించి ఓటర్ల జాబితాను తయారు చేయాలి
- పార్టీల ప్రతినిధులు సూచనలు సలహాలు పరిగణలోకి తీసుకోవాలి
- కచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు అన్ని పార్టీలు సహకరించాలి
- పొలిటికల్ సెక్రెటరీ మరియు జిల్లా రోల్ అబ్జర్వర్ డాక్టర్ నాగులాపల్లి శ్రీకాంత్



విశాఖపట్నం : విమర్శలకు తావులేని కచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించాలని రాష్ట్ర పొలిటికల్ సెక్రెటరీ మరియు జిల్లా రోల్ అబ్జర్వర్ డాక్టర్ నాగులాపల్లి శ్రీకాంత్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, జాయింట్ కలెక్టర్ జి సృజన, ఈ ఆర్ ఓ ల తో ఆయన సమావేశమై ఓటర్ల జాబితా పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేకించి భీమిలి, పెందుర్తి , గాజువాక తదితర ప్రాంతాల్లో ఇంకా సుమారు ఒక లక్షా 25 వేల ఓటర్లను నమోదు చేయాల్సి ఉందన్నారు. ఇందుకు డోర్ టు డోర్ సర్వే నిర్వహించి అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో చేర్చాలని సూచించారు. ఓటర్ల తుది జాబితా తయారీ అంశంలో పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇచ్చిన సలహాలు, సూచలను పరిగణలోకి తీసుకుంటూ ఓటర్ల తుది జాబితాను రూపొందించాలని అన్నారు. జాబితాలో నుంచి ఓటర్ల పేర్లు తొలగింపులో ఎటు వంటి విమర్శలకు తావు లేకుండా చూడాలని, డోర్ టు డోర్ వెరిఫికేషన్ తర్వాత మాత్రమే తొలగించాలని సూచించారు. ఓటర్ల జాబితా ఖచ్చితంగా లేకుంటే ఎన్నికల సమయంలో శాంతి భద్రతల సమస్య తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ఇటువంటి పరిస్థితులు తలెత్తకుండా కచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు ఈ ఆరో లను ఆయన కోరారు. అంతకుముందు ప్రత్యేకంగా పలు పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా రోల్ అబ్జర్వర్ శ్రీకాంత్ మాట్లాడుతూ రాబోవు ఎన్నికలు పటిష్టంగా నిర్వహించేందుకు ఖచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించాల్సి ఉందని ఇందుకు అన్ని పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు. పార్టీల ప్రతినిధులు చేసిన సూచనలు సలహాలలో జిల్లాస్థాయిలో అమలు చేయగలిగే వి వెంటనే అమలు చేస్తామని, పై స్థాయిలో తీసుకోవాల్సిన నిర్ణయాలను భారత ఎన్నికల సంఘం మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల ఒకటో తేదీన చిత్తు ఓటర్ల జాబితాను ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ నెలాఖరు వరకు ఆ జాబితాపై క్లెయిమ్స్ ను మరియు అభ్యంతరాలను స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. నవంబర్ 30 కల్లా అందిన క్లెయిమ్స్ ను మరియు అభ్యంతరాలను పరిష్కరించి, జనవరి 3వ తేదీ లోపు డేటాబేస్ను అప్డేట్ చేస్తామన్నారు. జనవరి నాలుగో తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

విశాఖ తూర్పు నియోజక వర్గం శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ బి ఎల్ ఓలు ఎవరు డోర్ టు డోర్ సర్వే నిర్వహించడం లేదని తెలిపారు. ఇంకా తమ నియోజకవర్గంలో వేలాది ఓటర్ల పేర్లను నమోదు చేయాల్సి ఉందని అన్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో సుమారు 30 నుండి 40 వేల ఓటర్ ల పేర్లు జాబితాలో చేర్చి ఉందన్నారు. ఇందుకు క్యాంపైన్ మోడ్లో ఓటర్ల జాబితా రివిజన్ ప్రక్రియను

నిర్వహించాల్సి ఉందన్నారు. ఫోటోలతో కూడిన ఓటర్ల జాబితా సాఫ్టాపీని తమకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

జాయింట్ కలెక్టర్-2, జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ డి ఓ భరత్ తేజ, అన్ని నియోజకవర్గాల ఈఆర్వోలు, వైయస్సార్ సి పి ప్రతినిధి దివాకర్, సిపిఎం ప్రతినిధి గంగరాజు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సుధాకర్ తదితరులతోపాటు టిడిపి, బిజెపి, బి ఎస్ పి తదితర పార్టీలకు చెందిన ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com